News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 04 | సంచిక :348 | ఖమ్మం | బుధవారం జనవరి 28, 2026 | CK NEWS | పేజీలు : 08


Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## మేడారం జాతరకు సర్వం సిద్ధం...



- నాలుగు రోజుల పాటు జరగనున్న మేడారం సమ్మక్క-సారక్క మహాజాతర ప్రారంభం
- ఈ వేడుకకు రెండు కోట్ల మందికి పైగా భక్తులు హాజరవుతారని అంచనా
- రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రూ. 251 కోట్లతో భారీ ఏర్పాట్లు
- భక్తుల కోసం ప్రత్యేక బస్సులు, రైళ్లు... అందుబాటులో హెలికాప్టర్ సేవలు!
- భద్రత కోసం 13,000 మంది పోలీసుల మోహరింపు, డ్రోన్లతో నిఘా

మిగతా2లో



# బల్దియాల్లో ఎన్నికల నగారా

**116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లలో ఎలక్షన్**

**నేటి నుంచి 30 వరకు నామినేషన్లు**
**- ఫిబ్రవరి 11న పోలింగ్.. 13న ఓట్ల లెక్కింపు**

**16న మేయర్, డిప్యూటీ మేయర్.. మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ల ఎన్నిక**

- తక్షణమే రాష్ట్రంలో అమల్లోకి ఎన్నికల కోడ్
- నేటి నుంచి నామినేషన్ల ప్రక్రియ
- మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి 6 రోజులే గడువు

మిగతా2లో



| రిజర్వేషన్లు ఇలా | |
|---|---|
| మొత్తం వార్డులు | 2,996 |
| మహిళలకు | 1,485 (50%) |
| కులాల వారీగా కేటాయింపు ఇలా.. | |
| బీసీలకు | 854 (28.5%) |
| ఎస్సీలకు | 444(14.8%) |
| ఎస్టీలకు | 187 (6.24%) |
| జనరల్ | 1,511 (50.4%) |



## జీ రామ్ జీ.. సర్‌పై మళ్లీ చర్చించలేం

**విపక్షాలకు తేల్చిచెప్పిన ప్రభుత్వం**

**నేటి నుంచి పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు**

దిల్లీ: గ్రామీణ ఉపాధి హామీ పథకం 'వీబీ జీ రామ్ జీ', ఓటర్ల జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ (సర్)లపై బడ్జెట్ సమావేశాల్లో చర్చించాలన్న విపక్షాల డిమాండును కేంద్ర సర్కారు తోసిపుచ్చింది. బుధవారం పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రభుత్వం మంగళవారం అఖిలపక్ష సమావేశం

మిగతా2లో



## దేశీయంగా విమానాల తయారీ

**ఎంబ్రాయర్ - అదానీ భాగస్వామ్య ఒప్పందం**

**కేంద్ర పౌరవిమానయాన మంత్రి రామ్మోహన్‌నాయుడు వెల్లడి**

మిగతా2లో

## సినిమా టికెట్ ధరల వ్యవహారాన్ని సింగిల్ జడ్జి వద్దే తేల్చుకోండి

**'షైన్ స్క్రీన్స్' అప్పీలుపై స్పష్టం చేసిన హైకోర్టు**

సినిమా టికెట్ ధరల పెంపునకు సంబంధించిన వివాదాన్ని సింగిల్ జడ్జి వద్దే తేల్చుకోవాలని హైకోర్టు మంగళవారం స్పష్టంచేసింది. 'మన శంకర వరప్రసాద్ గారు', 'రాజాసాబ్' సినిమాల

మిగతా2లో





## ఇరాన్‌పై యుద్ధ మేఘం

- పశ్చిమాసియాలో విమాన వాహకనౌకను మోహరించిన అమెరికా
- మాపై దాడిచేస్తే తగిన మూల్యం తప్పదంటూ అగ్రరాజ్యాన్ని హెచ్చరిస్తూ ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లో వెలసిన బిల్‌బోర్డు

దుబాయ్: పశ్చిమాసియాపై మరోసారి యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నాయి. అగ్ర రాజ్యానికి చెందిన విమాన వాహకనౌక యూఎస్ఎస్ అబ్రహాం లింకన్ ఈ ప్రాంతానికి చేరుకుంది. దీంతో ఇరాన్‌పై అమెరికా ఏ క్షణాన దాడి చేస్తుందోనన్న భయాందోళనలు నెలకొన్నాయి. అబ్రహాం లింకన్‌తోపాటు యూఎస్ఎస్ ఫ్రాంక్ ఈ పీటర్సన్ జూనియర్, యూఎస్ఎస్ స్ప్రువాన్స్ డిస్ట్రాయర్స్, యూఎస్ఎస్ మిషెల్ మార్ఫీ చేరుకున్నాయని అమెరికా సెంట్రల్

మిగతా2లో

### చర్చలకు సిద్ధం: అమెరికా

ఇరాన్ చర్చలకు రావాలనుకుంటే సిద్ధంగా ఉన్నామని అమెరికాకు చెందిన అధికారి ఒకరు పేర్కొన్నారు. చర్చలు ముందుకు సాగేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో ఇరాన్‌కు ఇప్పటికే తెలుసని వ్యాఖ్యానించారు.

# ఇండియా-ఈయూ వాణిజ్య ఒప్పందం..

**రాబోయే 10 ఏళ్లలో భారీగా తగ్గనున్న ధరలు**

- ఐరోపా కార్లు, మద్యం చౌక
- మన వ్యవసాయ ఉత్పత్తులకు ఊతం
- భద్రత, రక్షణ రంగంలోనూ బంధం బలోపేతం
- భారతీయ నిపుణులను ఆహ్వానించేందుకూ సై
- చరిత్రలోనే భారీ ఒప్పందం: మోదీ
- 'మదర్ ఆఫ్ ఆల్ డీల్స్'గా వ్యాఖ్యానించిన ఉర్సులా

మిగతా2లో



## దిల్లీ హైకోర్టును ఆశ్రయించిన అకీరా నందన్



న్యూ దిల్లీ, జనవరి 27: ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కుమారుడు అకీరా నందన్ దిల్లీ హైకోర్టును ఆశ్రయించాడు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగించి రూపొందించిన ఓ సినిమాతో తన వ్యక్తిత్వం, గోప్యతా హక్కులను ఉల్లంఘించారని తన పిటిషన్‌లో ఆరోపించాడు. ఏఐ మార్ఫింగ్ డీప్ ఫేక్ టెక్నాలజీతో రూపొందించిన ఈ సినిమాలో తన ముఖ కవళికలు, స్వరం, వ్యక్తిత్వాన్ని ఉపయోగించారని పిటిషన్‌లో పేర్కొన్నాడు అకీరా.

మిగతా2లో



## ఐదు గంటల పాటు జోగినపల్లి సంతోష్ రావు విచారణ

- ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ మాజీ ఎంపీని ప్రశ్నించిన సిట్
- మధ్యాహ్నం 3 గంటల నుంచి ప్రశ్నించిన సిట్
- ఇంటెలిజెన్స్ చీఫ్‌గా ప్రభాకర్ రావు నియామకం నిర్ణయం ఎవరిదని ప్రశ్నించిన సిట్

బీఆర్ఎస్ నాయకుడు, రాజ్యసభ మాజీ సభ్యుడు సంతోష్ రావును ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) సుదీర్ఘంగా విచారించింది. సిట్ విచారణ కొద్దిసేపటి కిందట ముగిసింది. సాయంత్రం మూడు గంటలకు

మిగతా2లో



## 15 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియా నిషేధం

- సెనెట్‌లో చర్చ అనంతరం దీనిపై నిర్ణయం: మెక్రాన్‌ం

పారిస్: పిల్లలపై సామాజిక మాధ్యమాల ప్రభావాన్ని అరికట్టేందుకు ఫ్రాన్స్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 15 ఏళ్లలోపు

మిగతా2లో

# ‘పుర’ సమర భేరి

తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగింది. ఇటీవలే గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ పూర్తి కాగా రాష్ట్ర ఎన్నికల అధికారి రాణి కుముదిని మంగళవారం 7 నగరపాలక సంస్థలు, 116 పురపాలక సంఘాల ఎన్నికలకు షెడ్యూలు వెలువరించారు. వెంటనే కోడ్ అమల్లోకి వచ్చింది. 7 నగర పాలక సంస్థల్లోని 414 డివిజన్లు, 116 పురపాలక సంఘాల్లోని 2,582 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. బుధవారం నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానుంది. ఫిబ్రవరి 11న ఒకే దఫాలో ఎన్నికలు నిర్వహించనున్నారు. బ్యాలెట్ పద్ధతిన ఆ రోజు ఉదయం 7 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. మొత్తం 52,43,023 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వచ్చే నెల 16న మేయర్, డిప్యూటీ మేయర్; పురపాలక సంఘాల ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్‌పర్సన్ ఎన్నికలను నిర్వహిస్తామని రాణి కుముదిని తెలిపారు. ఉదయం ఆమె అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్‌రెడ్డిలతో సమావేశమైన పిదప ఎన్నికల షెడ్యూలును విడుదల చేశారు. ‘మేడారం జాతరకు తరలిన మాదిరిగా వెళ్లి ఓటు హక్కును వినియోగించుకోవాలి. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో నమోదైన 85 శాతం పోలింగ్ కంటే ఎక్కువ ఓటింగ్ రికార్డు కావాలి’ అని ఆమె ఆకాంక్షించారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో తొలిసారిగా వెబ్‌కాస్టింగ్ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. కొత్తగా ఏర్పాటైన మున్సిపాలిటీలు, 2020 జనవరి 8న ఎన్నికలు జరిగినవి కలిపి మొత్తం 116 పురపాలక సంఘాలకు, 7 కార్పొరేషన్లకు ఎలక్షన్లు జరుగుతున్నాయి. జీహెచ్ఎంసీ, వరంగల్, ఖమ్మం కార్పొరేషన్లు; సిద్దిపేట, కొత్తూరు, నకిరేకల్, అచ్చంపేట, జడ్చర్ల మున్సిపాలిటీల పాలకవర్గాలకు ఇంకా గడువు ఉంది. ఫిబ్రవరి 14న నగర పాలక సంస్థల్లో మేయర్, డిప్యూటీ మేయర్; పురపాలక సంఘాల్లో ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్‌పర్సన్ల ఎన్నిక కోసం ప్రత్యేక సమావేశం నిర్వహణకు నోటిఫికేషన్ జారీ చేస్తారు.

16న ఉదయం 11 గంటల నుంచి కార్పొరేటర్లు, కౌన్సిలర్లు ప్రమాణస్వీకారం చేస్తారు. మధ్యాహ్నం 12.30కి మేయర్, డిప్యూటీ మేయర్, ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్‌పర్సన్ల ఎన్నిక నిర్వహించి అధికారులు ఫలితాలు ప్రకటిస్తారు. ఆ రోజు ఎన్నిక జరగని పక్షంలో తర్వాతి రోజు... ఫిబ్రవరి 17న ఎన్నికలు నిర్వహిస్తారు. మేయర్, ఛైర్‌పర్సన్ల ఎన్నికలు నిర్వహించిన తర్వాత డిప్యూటీ మేయర్, వైస్ ఛైర్‌పర్సన్ల ఎన్నికలు నిర్వహిస్తారు.

**8,203 పోలింగ్ కేంద్రాలు**

ఎన్నికల కోసం మొత్తం 8,203 పోలింగ్ కేంద్రాలు, 16,031 బ్యాలెట్ బాక్సులు, 137 స్ట్రాంగ్ రూమ్‌లు, 136 ఓట్ల లెక్కింపు కేంద్రాలను ఏర్పాటు చేశారు.

మొత్తం 742 మంది జోనల్ అధికారులు, 1,379 మంది రిటర్నింగ్ అధికారులు, 1,547 మంది సహాయ రిటర్నింగ్ అధికారులు, 950 మంది ప్రిసైడింగ్ అధికారులు, 31,428 మంది ఎన్నికల సిబ్బంది విధుల్లో పాల్గొంటారు.

**షెడ్యూలు ఇలా...**

బుధవారం రిటర్నింగ్ అధికారులు.. కార్పొరేషన్లలో డివిజన్లు, మున్సిపాలిటీల్లో వార్డుల వారీగా ఎన్నికల నోటిఫికేషన్లు జారీ చేస్తారు. ఉదయం 10.30 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు నామినేషన్ల స్వీకరణ. ఓటర్ల జాబితా ప్రదర్శన ఉంటుంది.

**జనవరి 30: నామినేషన్ల స్వీకరణకు తుది గడువు.**

31: నామినేషన్ల పరిశీలన, అర్హుల జాబితా ప్రచురణ.

ఫిబ్రవరి 1: నామినేషన్ల తిరస్కరణపై అప్పీల్ చేసుకునేందుకు గడువు. 2: అప్పీళ్ల పరిష్కారం.

3: మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు. అదే రోజు పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితా ప్రచురణ.

11: ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్. 12: అవసరమైతే రీ-పోలింగ్.

13: ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన.

# ఇండియా-ఈయూ వాణిజ్య ఒప్పందం..

భారత్- యూరోపియన్ యూని యన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం పూర్తయింది. 18 సంవత్సరాల నిరీక్షణ తర్వాత భారతదేశం, యూరోపియన్ యూనియన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదరడం వైన్, విస్కీ ప్రియులు, లగ్జరీ కార్ల అభిమానులకు ఆనందాన్ని ఇస్తోంది. ఈ ట్రేడ్ డీల్ ద్వారా భారతీయ వస్తువులకు యూరోపియన్ మార్కెట్ల తలుపులు తెరుచుకుంటాయి. యూరప్ నుంచి దిగుమతి అయిన వస్తువులు భారతదేశంలో చౌకగా లభిస్తాయి. ఈ ఒప్పందాన్ని అన్ని వాణిజ్య ఒప్పందాలకు తల్లి అని యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయన్ అభివర్ణించారు. ప్రస్తుతం యూకే నుంచి భారత్ కు దిగుమతి అవుతున్న స్కాచ్ విస్కీ, జిన్ పై 150 శాతం సుంకాలను విధిస్తున్నారు. తాజా ఒప్పందం నేపథ్యంలో ఆ సుంకాలు 20 శాతానికి తగ్గుతాయి. అయితే దీనిని వెంటనే కాకుండా 5-10 సంవత్సరాల కాల వ్యవధిలో అమలు చేస్తారు. దీంతో యూరప్‌నకు చెందిన ప్రీమియం జిన్ లు, వైన్, వోడ్కాలు చౌకగా లభిస్తాయి. అలాగే భారతీయ మద్యానికి కూడా ఈయూ సభ్య దేశాలలో పన్ను మినహాయింపులు లభిస్తాయి. మెర్సిడెస్, బీఎమ్‌డబ్ల్యూ, ఆడి వంటి యూరోపియన్ కార్లకు ప్రస్తుతం 100 శాతం పన్నులు విధిస్తున్నారు. ఒప్పందం తర్వాత ఆ పన్నులు నిర్ణయించిన కాల వ్యవధిలో పది శాతానికి తగ్గుతాయి. అయితే రూ. 25 లక్షల కంటే తక్కువ ధరకు అమ్ముడుపోయే అవకాశం ఉన్న కార్లను మాత్రం భారత్ కు ఈయూ ఎగుమతి చేయదు. భారత ఆటోమొబైల్ పరిశ్రమను రక్షించడానికి ఈ నిబంధన పెట్టారు. యూరప్ నుంచి దిగుమతి అయ్యే కేన్సర్, ఇతర తీవ్రమైన అనారోగ్యాల చికిత్సల్లో ఉపయోగించే మందుల ధరలు కూడా తగ్గుతాయి. అలాగే యూరప్ నుంచి భారత్ దిగుమతి చేసుకునే వైద్య పరికరాల ధరలు కూడా తగ్గుతాయి. యూరప్ నుంచి దిగుమతి చేసుకునే విమానాల విడి భాగాలు, మొబైల్ ఫోన్లు, హైటెక్ ఎలక్ట్రానిక్ వస్తువుల పై సుంకాలు తగ్గుతాయి. ఇది భారతదేశంలో గాడ్జెట్ల తయారీ ఖర్చులను తగ్గిస్తుంది. తుది వినియోగదారునికి ప్రయోజనం చేకూరుస్తుంది. ముఖ్యంగా మొబైల్ ఫోన్లు చౌకగా లభించవచ్చు. ఇనుము, రసాయన ఉత్పత్తుల పై సున్నా సుంకాల ప్రతిపాదన ఉంది. దీని వలన నిర్మాణ, పారిశ్రామిక రంగాలలో ముడి పదార్థాల ధరలు తగ్గుతాయి. అలాగే చాక్లెట్లు, సౌందర్య సాధనాలు, పలు గృహోపకరణాలు కూడా గతంలో కంటే చౌకగా లభిస్తాయి. భారత్ లో తయారయ్యే వస్త్రాలు, పాదరక్షలు, ఆటో భాగాలు, రత్నాలు, ఆభరణాలు, ఫర్నిచర్, క్రీడా వస్తువులు, రసాయనాలు, యంత్ర పరికరాల పై ఈయూ పన్నుల నుంచి మినహాయింపు లభిస్తుంది. ఈ మేరకు భారతీయ వస్త్ర, ఫుట్‌వేర్, ఆటో మొబైల్స్, ఇంజినీరింగ్ ఉత్పత్తుల సంస్థలు భారీగా లాభపడనున్నాయి.

# మేడారం జాతరకు సర్వం సిద్ధం...

తెలంగాణ కుంభమేళాగా ప్రసిద్ధి చెందిన ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర, మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతర (జనవరి 28) ప్రారంభం కానుంది. ములుగు జిల్లాలోని మేడారం గ్రామంలో జరిగే ఈ నాలుగు రోజుల వేడుకకు దేశం నలుమూలల నుంచి సుమారు రెండు కోట్లకు పైగా భక్తులు తరలివస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. హైదరాబాద్‌కు దాదాపు 240 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ గిరిజన పుణ్యక్షేత్రం ఇప్పటికే జనసంద్రంగా మారింది.

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, ఒడిశా సహా పలు రాష్ట్రాల నుంచి గిరిజనులు, గిరిజనేతరులు ఈ జాతరకు పోటెత్తుతున్నారు. ఇప్పటికే గత కొద్ది రోజులుగా దాదాపు 10 లక్షల మంది భక్తులు అమ్మవార్లను దర్శించుకున్నారు. వనదేవతలైన సమ్మక్క, సారలమ్మల వీరత్వాన్ని, త్యాగాన్ని స్మరించుకుంటూ రెండేళ్లకోసారి ఈ జాతరను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు.

**ప్రభుత్వం భారీ ఏర్పాట్లు**

ఈ ఏడాది జాతర కోసం రాష్ట్ర ప్రభుత్వం శాశ్వత మౌలిక సదుపాయాల కల్పనకు రూ. 251 కోట్లు ఖర్చు చేసింది. 21 శాఖలకు చెందిన 42,000 మందికి పైగా అధికారులు, సిబ్బందిని, 2000 మంది ఆదివాసీ వాలంటీర్లను భక్తుల సేవ కోసం నియమించారు. భద్రతా ఏర్పాట్లలో భాగంగా 13,000 మంది పోలీసులను మోహరించారు. కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత డ్రోన్లతో జాతరను పర్యవేక్షిస్తున్నారు. 1,418 ఎకరాల్లో 42 పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేశారు. జంపన్న వాగు వద్ద 200 మంది గజ ఈతగాళ్లను, 30 వైద్య శిబిరాల్లో 5,192 మంది వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచారు. పారిశుద్ధ్యం కోసం 5,000 మంది కార్మికులు, 5,700 తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేశారు. భక్తుల రవాణా కోసం టీజీఎస్ఆర్టీసీ 4,000 ప్రత్యేక బస్సులను, దక్షిణ మధ్య రైల్వే 28 ప్రత్యేక రైళ్లను నడుపుతోంది. పర్యాటక శాఖ హనుమకొండ నుంచి మేడారానికి హెలికాప్టర్ సేవలను కూడా అందిస్తోంది. రౌండ్ ట్రిప్‌తో కూడిన వీఐపీ దర్శనానికి రూ. 35,999, జాతర ఏరియల్ వ్యూ కోసం ఒక్కొక్కరికి రూ. 4,800 చొప్పున ఛార్జీలను నిర్ణయించారు.

**జాతర నేపథ్యం, సంప్రదాయాలు**

కాకతీయ పాలకుల పన్నుల విధానాన్ని ఎదిరించి పోరాడిన గిరిజన వీరవనితలు సమ్మక్క, ఆమె కుమార్తె సారక్క (సారలమ్మ)ల శౌర్యాన్ని స్మరించుకుంటూ ఈ జాతరను నిర్వహిస్తారు. కోయ తెగకు చెందిన ఈ తల్లీకూతుళ్లను గిరిజనులు దేవతలుగా కొలుస్తారు. పోరాటంలో అలసిపోయిన సమ్మక్క చిలుకలగుట్ట వైపు వెళ్లి అదృశ్యమయ్యిందని, ఆమె కోసం వెతికిన గిరిజనులకు ఓ వెదురు చెట్టు కింద కుంకుమ భరిణె మాత్రమే లభించిందని స్థానిక కథనం. అప్పటి నుంచి రెండేళ్లకోసారి గిరిజన పూజారులు వెదురు వనంలో ప్రత్యేక పూజలు చేసి, కుంకుమ భరిణె, ఎర్రటి వస్త్రం చుట్టిన వెదురు కర్రను సమ్మక్క ప్రతిరూపంగా భావించి గద్దెల వద్దకు తీసుకువస్తారు. అంతకుముందు రోజు కన్నేపల్లి నుంచి సారలమ్మను తీసుకువచ్చి గద్దెలపై ప్రతిష్ఠించడంతో జాతర అధికారికంగా మొదలవుతుంది. భక్తులు తమ బరువుకు సమానమైన బెల్లాన్ని (బంగారం) అమ్మవార్లకు సమర్పిస్తారు. జంపన్న వాగులో పుణ్యస్నానాలు ఆచరించడం ఇక్కడి ముఖ్యమైన సంప్రదాయం.

# దేశీయంగా విమానాల తయారీ

కేంద్ర మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు సమక్షంలో ఎంఓయూ కుదుర్చుకుంటున్న అదానీ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ ప్రెసిడెంట్ - సీఈఓ ఆశీష్‌రాజవంశి, ఎంబ్రాయెర్ ప్రెసిడెంట్ - సీఈఓ అర్జన్ మెయిజర్. చిత్రంలో పౌరవిమానయాన కార్యదర్శి సమీర్‌కుమార్‌సిన్హా, రక్షణశాఖ కార్యదర్శి రాజేష్‌కుమార్‌సింగ్, ఎరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ సతీష్‌రెడ్డి ఇతరులు

ఈనాడు, దిల్లీ: దేశంలో అత్యధిక డిమాండ్ ఉన్న 80-150 సీట్ల విమానాలను ఇక్కడే తయారుచేసే వ్యవస్థ ఏర్పాటు కోసం అదానీ గ్రూప్, బ్రెజిల్‌కు చెందిన ఎంబ్రాయెర్ మధ్య అవగాహనా ఒప్పందం కుదిరినట్లు కేంద్ర పౌరవిమానయాన మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు వెల్లడించారు. మంగళవారం తన కార్యాలయంలో విలేకరులకు ఈ విషయాన్ని మంత్రి తెలిపారు. ‘దేశీయ అవసరాలకు తగ్గట్టు, స్థానికంగా విమానాలు తయారుచేసుకోవాలన్నది మన చిరకాల వాంఛ. తాజా ఎంఓయూ అందులో ఒక కీలకఘట్టం. దీని ప్రకారం అదానీ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్, ఎంబ్రాయెర్ కలిసి దేశంలో విమాన తయారీ కేంద్రం ఏర్పాటుచేస్తాయి. ఇందుకు పౌరవిమానయానశాఖ సంపూర్ణ మద్దతు ఇస్తోంది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో మేకిన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ విధానాల ద్వారా తయారీని ప్రోత్సహిస్తున్నాం. అందుకే ఎంబ్రాయెర్ ముందుకొచ్చింది. దేశీయంగా రోజూ 5 లక్షలమంది విమానాల్లో ప్రయాణిస్తున్నారు. భవిష్యత్తులో ఈ సంఖ్య మరింత పెరుగుతుంది కనుక, విమానాశ్రయాలను పెంచుకుంటూ వెళ్తున్నాం. విమానాలను కూడా దేశంలోనే తయారు చేసుకోగలిగితే, ధరల పరంగా సానుకూలతతో కూడా మన యువతకు నాణ్యమైన ఉద్యోగాలు లభిస్తాయి. చిన్న నగరాలకు సర్వీసులు పెరుగుతున్నందున, 80-150 సీట్ల విమానాలు తయారుచేయాలని అదానీ-ఎంబ్రాయెర్ సంస్థలు నిర్ణయించాయి. వచ్చే నెల బ్రెజిల్ అధ్యక్షుడు మనదేశ పర్యటనకు వచ్చినప్పుడు, ప్రధాని మోదీతో కలిసి మరిన్ని నిర్ణయాలు తీసుకుంటారు. ఎంబ్రాయెర్ తయారుచేసిన విమానాన్ని ‘బుధవారం హైదరాబాద్‌లో ప్రారంభమయ్యే వింగ్స్ ఇండియాషో’లో ప్రదర్శిస్తాం. దేశీయ విమానయాన సంస్థలు దాన్ని చూసి, ఆర్డర్లు పెట్టేలా ప్రోత్సహిస్తాం. ఎంబ్రెయిర్ విమానాలు ఇక్కడ తయారైతే దేశీయ అవసరాలు తీరడంతో పాటు, ఎగుమతులు చేయడానికీ వీలవుతుంది’ అని రామ్మోహన్‌నాయుడు ప్రకటించారు.

**తయారీ కేంద్రం ఎక్కడో?**

మనదేశంలో విమానాల తయారీ కోసం ఎంబ్రాయెర్ భాగస్వామ్యంలో ఫైనల్ అసెంబ్లీ లైన్ నెలకొల్పుతామని అదానీ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ డైరెక్టర్ జీత్ అదానీ తెలిపారు. ఇందుకు ఎంత పెట్టుబడులు పెట్టేదీ, ప్లాంటును ఎక్కడ నిర్మించేదీ వెల్లడించలేదు. రెండు ప్రాంతాలను పరిశీలిస్తున్నామని.. రెండు నెలల్లో ఏదో ఒక స్థలాన్ని ఎంచుకుంటామని వివరించారు. విమానాల తయారీ, సరఫరా వ్యవస్థ, విక్రయానంతర సేవలు, పైలట్ శిక్షణ వంటి అంశాల్లో ఇరుసంస్థలు సహకరించుకుంటాయి. గుజరాత్ లేదా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఈ ప్లాంటును నెలకొల్పే అవకాశం ఉందని ఊహాగానాలు వస్తున్నాయి.

**సాంకేతికతా బదిలీ అవుతుంది**

దేశీయంగా విమానాలను అసెంబ్లింగ్ చేయడమే కాదని, సాంకేతికతను కూడా ఎంబ్రాయెర్ బదిలీ చేస్తుందని పౌరవిమానయాన కార్యదర్శి సమీర్ కుమార్ సిన్హా తెలిపారు. విమానాల కోసం విదేశాలపై ఆధారపడటాన్ని ఇది తగ్గిస్తుందని వివరించారు. విమానాల నిర్వహణ-మరమ్మతు-ఓవర్‌హాలింగ్ (ఎంఆర్ఓ) కేంద్రం కూడా నెలకొల్పుతారు కనుక, వ్యయాలు తగ్గుతాయని పేర్కొన్నారు. ప్రస్తుతం మనదేశంలో ఎంబ్రాయెర్ విమానాలు 50 సేవలందిస్తున్నాయి. వైమానికదళం, ప్రభుత్వ ఏజెన్సీలకు సేవలందించడంతో పాటు బిజినెస్‌జెట్‌లుగా ఇవి ఉన్నాయి. రాబోయే 20 ఏళ్లలో దేశీయ విపణికి 80-146 సీట్ల విమానాలు 500 కావాల్సి ఉంటుందన్నది ఎంబ్రాయెర్ అంచనా.

# ఇరాన్‌పై యుద్ధ మేఘం

-మొదటిపేజీ తరువాయి

కమాండ్ ధ్రువీకరించింది. ప్రాంతీయ భద్రత, సుస్థిరతల కోసం వీటిని మోహరించినట్లు పేర్కొంది. పలు ఫైటర్ జెట్లు, మిలిటరీ కార్గో విమానాలను పశ్చిమాసియా ప్రాంతానికి పెంటగాన్ తరలించనున్నట్లు మీడియా కథనాలు తెలియజేస్తున్నాయి. ఇరాన్‌లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళనలు జరుగుతున్న క్రమంలో జరిగిన ఘర్షణల్లో వేల మంది ప్రాణాలు కోల్పోయారు. ఆందోళనకారులకు వ్యతిరేకంగా ఇరాన్ ప్రభుత్వం ఏదైనా చర్య తీసుకుంటే జోక్యం చేసుకుంటామని అమెరికా హెచ్చరించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే అమెరికా భారీగా బలగాలను మోహరిస్తోంది. దీంతో ఇరుదేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి.

## ఐదు గంటల పాటు జోగినపల్లి
# సంతోష్ రావు విచారణ

- మొదటి పేజి తరువాయి

ప్రారంభమైన విచారణ ఐదు గంటల పాటు కొనసాగింది. సిట్ అధికారులు సంతోష్ రావు వాంగ్మూలాన్ని నమోదు చేశారు. ఇంటెలిజెన్స్ చీఫ్‌గా ప్రభాకర్ రావు నియామకం నిర్ణయం ఎవరిదని ప్రశ్నించినట్లు సమాచారం. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారానికి సంబంధించి ఆధారాలను ముందుంచి సిట్ ఆయనను ప్రశ్నించినట్టు తెలుస్తోంది.

ప్రభాకర్ రావుకు ఇంటెలిజెన్స్ చీఫ్, ఎస్ఐబీ చీఫ్ బాధ్యతలు అప్పగించడంలో నిర్ణయం, ఆదేశాలు ఎవరు ఇచ్చారనే అంశంపై సంతోష్ రావును

సిట్ ప్రశ్నించినట్లు సమాచారం. ఇదిలా ఉండగా, ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ ఇదివరకే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆ పార్టీ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావును విచారించిన విషయం విదితమే.

## దిల్లీ హైకోర్టును ఆశ్రయించిన అకీరా నందన్

-మొదటిపేజీ తరువాయి

ఏఐ సినిమాతో పాటు, యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్ బుక్, ఎక్స్ లలో పెద్ద సంఖ్యలో తన పేరుతో నకిలీ ప్రొఫైల్స్, సోషల్ మీడియా పేజీలు ఉన్నాయని, వాటిని తొలగించాలని హైకోర్టును అకీరా నందన్ అభ్యర్థించాడు. అతడి పిటిషన్ స్వీకరించిన హైకోర్టు ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. ఏఐ సాయంతో తీసిన ఓ లవ్ స్టోరి సినిమా పై హైకోర్టు నిషేధం విధించింది. కృత్రిమ మేధస్సు, డీప్ ఫేక్ సాంకేతిక పరిజ్ఞానాల ద్వారా అకీరా నందన్ పేరు, ఇమేజ్, పోలిక, స్వరం, వ్యక్తిత్వాన్ని ఉపయోగించడం దోపిడీ చేయడమేనని హైకోర్టు వ్యాఖ్యానించింది. పిటిషనర్ ప్రతిష్ఠకు భంగం కలిగించేలా వక్రీకరించిన కంటెంట్‌ను రూపొందించడం అతని గోప్యతా హక్కును ఉల్లంఘించడమే అవుతుందని పేర్కొంది. ఈ వీడియోకు సంబంధించిన సోషల్ మీడియా ఖాతాలు తొలగించాలని, ఐపి వివరాలను బహిర్గతం చేయాలని మెటా, యూట్యూబ్, ఇన్ స్టాగ్రామ్, ఫేస్ బుక్, ఎక్స్ సంస్థలకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ కేసు విచారణ జస్టిస్ తుషార్ రావు ధర్మాసనం ముందు జరిగింది. అకీరా నందన్ తరఫున సీనియర్ న్యాయవాది సాయి దీపక్ దిల్లీ హైకోర్టులో పిటిషన్ వేశారు. గూగుల్ తరఫున ఆదిత్యా గుప్తా, మెటా తరఫున వరుణ్ పాఠక్ న్యాయవాదులు కోర్టులో హాజరయ్యారు.

# సినిమా టికెట్ ధరల వ్యవహారాన్ని సింగిల్ జడ్జి వద్దే తేల్చుకోండి

టికెట్ ధరలను పెంచుతూ ప్రభుత్వం జారీ చేసిన మెమోను సవాల్ చేస్తూ న్యాయవాది డి.చంద్రబాబు దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన సింగిల్ జడ్జి.. ఆ మెమోను రద్దు చేయడంతోపాటు టికెట్ ధరలను పెంచడానికి నిర్ణయం తీసుకుంటే 90 రోజుల ముందే వెల్లడించాలంటూ ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు సింగిల్ జడ్జి ఇచ్చిన ఆదేశాలను సవాల్ చేస్తూ షైన్ స్క్రీన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఎల్ఎల్‌పీ దాఖలు చేసిన అప్పీలుపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం.మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం మంగళవారం విచారణ చేపట్టింది. వాదోపవాదనలు విన్న ధర్మాసనం.. ప్రస్తుతం టికెట్ ధరల పెంపునకు సంబంధించిన పిటిషన్లు సింగిల్ జడ్జి వద్ద పెండింగ్‌లో ఉన్నాయని.. అభ్యంతరాలుంటే సింగిల్ జడ్జి వద్దే చెప్పుకోవాలని పేర్కొంది.

## 15 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియా నిషేధం

పిల్లలు సామాజిక మాధ్యమాలు వినియోగించకుండా ఓ చట్టం తీసుకురానుంది. ఈ విషయాన్ని ఫ్రాన్స్ దేశాధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ ప్రకటించారు. 15 ఏళ్లలోపు పిల్లలు సోషల్ మీడియా మాధ్యమాలను ఉపయోగించడాన్ని నిషేధించే బిల్లుకు ఫ్రాన్స్ దిగువ సభలోని శాసనసభ్యులు మద్దతిచ్చారన్నారు. సెనెట్‌లో దీనిపై చర్చ జరిపి, బిల్లుపై నిర్ణయం తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. పిల్లలు గంటలకొద్దీ సమయాన్ని స్క్రీన్‌కు కేటాయించడం వల్ల వారిలో తలెత్తుతున్న ఆరోగ్య, మానసిక సమస్యలను నివారించడానికి ఈ చర్యలు తీసుకుంటున్నట్లు మెక్రాన్ వెల్లడించారు. ఫిబ్రవరి చివరికి సెనెట్ ఈ బిల్లును ఆమోదించే అవకాశం ఉందని ఫ్రాన్స్ అధికారులు పేర్కొన్నారు. సోషల్ మీడియాపై నిబంధనలు సెప్టెంబరు 1 నుంచి అమల్లోకి వస్తాయన్నారు. 15 ఏళ్లలోపు పిల్లల ఖాతాలను తొలగించడానికి సామాజిక మాధ్యమాల సంస్థలకు డిసెంబరు 31 వరకు సమయం ఇస్తున్నట్లు తెలిపారు. ఈ బిల్లులో పాఠశాలల్లో పిల్లల మొబైల్ ఫోన్ వాడకం పైనా నిషేధం ఉంటుందన్నారు. ఈ చట్టం అమల్లోకి వస్తే టీనేజర్ల సోషల్ మీడియా వాడకంపై దేశవ్యాప్తంగా నిషేధాన్ని ప్రవేశపెట్టిన రెండో దేశంగా ఫ్రాన్స్ నిలుస్తుంది. ఇప్పటికే ఆస్ట్రేలియా ప్రభుత్వం దేశంలోని పదహారేళ్ల కన్నా తక్కువ వయసున్నవారు సోషల్ మీడియా వాడకుండా నిషేధించింది.

## జీ రామ్ జీ.. సర్‌పై మళ్లీ చర్చించలేం

-మొదటిపేజీ తరువాయి

నిర్వహించింది. రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈ భేటీకి అధ్యక్షత వహించారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో తీసుకువచ్చిన కొత్త చట్టం, సర్, అమెరికా సుంకాల ప్రభావం, విదేశాంగ విధానం, వాయు కాలుష్యం, పడిపోతున్న రూపాయి విలువ, 16 ఏళ్లలోపువారికి సామాజిక మాధ్యమాల నిషేధం వంటి పలు అంశాలను చర్చకు చేపట్టాలని విపక్ష నేతలు డిమాండ్ చేశారు. సమావేశాల్లో చర్చకు వచ్చే అంశాల వివరాలనైనా ప్రభుత్వం తమకు పంపిణీ చేయలేదని జైరాం రమేశ్ (కాంగ్రెస్), జాన్ బ్రిట్టాస్ (సీపీఎం) తదితరులు అభ్యంతరం వ్యక్తంచేశారు. వీబీ జీ రామ్ జీ, సర్‌లపై చర్చకు ప్రభుత్వం తిరస్కరించినా వాటితో పాటు పలు అంశాలను ప్రస్తావించి ఇరుకునపెట్టాలని కాంగ్రెస్ నిర్ణయించింది. పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీ నివాసంలో జరిగిన పార్టీ పార్లమెంటరీ వ్యూహ బృందం సమావేశంలో ఉభయసభల విపక్ష నేతలు రాహుల్‌గాంధీ, మల్లికార్జున ఖర్గే పాల్గొన్నారు. ఉమ్మడి వ్యూహంపై చర్చించేందుకు బుధవారం ఉదయం ఖర్గే ఛాంబర్లో విపక్షాల సమావేశాన్ని ఏర్పాటుచేశారు. వ్యూహంపై భాజపా కూడా సమావేశమైంది. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తొలిరోజు పార్లమెంటు ఉభయసభలను ఉద్దేశించి ప్రసంగిస్తారు.

## ఐ.ఎన్.హెచ్.ఆర్.పి.సి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎం.ఏ ఖైసర్




**జనవరి (27) సి కె న్యూస్ అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి.**
**నారాయణఖేడ్, జనవరి 27:** ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ (ఐ.ఎన్.హెచ్.ఆర్.పి.సి) సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా మొహమ్మద్ అబ్దుల్ ఖైసర్‌ను నియమిస్తున్నట్లు ఐ.ఎన్.హెచ్.ఆర్.పి.సి తెలంగాణ రాష్ట్ర చైర్మన్ నవోదయ సిద్దు తెలిపారు. బషీరాబాద్‌లో నిర్వహించిన ఐ.ఎన్.హెచ్.ఆర్.పి.సి2026 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ఈ నియామకాన్ని ప్రకటించి నియామక పత్రాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా నవోదయ సిద్దు మాట్లాడుతూ, మానవ హక్కుల పరిరక్షణలో ఖైసర్ సేవలు ప్రశంసనీయమని, సామాజిక సేవా రంగంలో ఆయనకు ఉన్న అనుభవాన్ని గుర్తించి ఈ బాధ్యత అప్పగించినట్లు తెలిపారు. జిల్లాలో మానవ హక్కుల ఉల్లంఘనలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, బాధితులకు న్యాయం అందేలా కృషి చేయాలని సూచించారు.

కొత్త బాధ్యతలు స్వీకరించిన ఖైసర్ మాట్లాడుతూ, తనపై ఉంచిన నమ్మకానికి సంస్థ చైర్మన్ నవోదయ సిద్దు, రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ డిగ్గే బాబు, జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఓంప్రకాష్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఐ.ఎన్.హెచ్.ఆర్.పి.సి లక్ష్యాల సాధన కోసం అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. మానవ హక్కుల పరిరక్షణే లక్ష్యంగా జిల్లాలో సంస్థను మరింత బలోపేతం చేస్తానని అన్నారు.

## చేతన మీసేవ నిర్వాహకుడు రంజిత్ నాయక్‌కు ఉత్తమ సేవల ప్రశంసా పత్రం...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్)జనవరి 27,**
భద్రాచలం పట్టణంలోని చేతన మీసేవ కేంద్రం ద్వారా భద్రాచలం ఏజెన్సీ ప్రజలకు, ముఖ్యంగా పేద ప్రజలకు మరియు వృద్ధులకు నిరంతరం సేవలందించినందుకు, చేతన మీసేవ నిర్వాహకులు భూక్యా రంజిత్ నాయక్ కి ఉత్తమ సేవల ప్రశంసా పత్రం లభించింది. ప్రజల అవసరాలను అర్థం చేసుకుంటూ, సహనంతో, బాధ్యతతో సేవలందిస్తున్న రంజిత్ నాయక్ సేవలను గుర్తించి అధికారులు ఈ ప్రశంసా పత్రాన్ని అందజేశారు.

హైదరాబాద్‌లో నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఈసేవల అభివృద్ధి సంస్థ కమిషనర్ టి. రవికిరణ్ ఈ ప్రశంసా పత్రాన్ని అధికారికంగా అందజేశారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, మీసేవ నిర్వాహకులు ఇదే సేవాభావం, అంకితభావంతో ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.

ఈ ఘనత సాధించిన భూక్యా రంజిత్ నాయక్ ని భద్రాచలం ఏజెన్సీ ప్రజలు, పలువురు ప్రముఖులు హృదయపూర్వకంగా అభినందించారు.

## మెగా యోగ, ప్రకృతి వైద్య శిబిరం విజయవంతం




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం ప్రతినిధి, ( సాయి కౌశిక్), జనవరి 27,** తెలంగాణ ప్రభుత్వం యోగ అధ్యయన పర్షద్ మరియు ఆయుష్ శాఖ డైరెక్టర్ అండ్ సెక్రటరీ డా. పెరుగు శ్రీకాంత్ బాబు మరియు కొనిజెటి రోషయ్య నేచర్ క్యూర్ హాస్పిటల్ డా. ఏ. మాలతీ శ్యామల ఆధ్వర్యంలో ఆయుష్ మెడికల్ క్యాంపు నామ్ ప్రకృతి వైద్యము మరియు యోగ శిబిరం భద్రాచలం రిటైర్డ్ పెన్షనర్ ఆఫీస్ నందు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో వృద్ధులు పెన్షనర్ లు బారి ఎత్తున హాజరై వైద్యపరీక్షలు చేయించుకున్నారు. క్యాంపు కోర్డినేటర్ ఏ. నవీన్ జ్యోతి, డా. శ్రీ క్రిష్ణ సీనియర్ మెడికల్ ఆఫీసర్, డీపీఎం డా. మహేష్ గౌడ్, డిస్ట్రిక్ట్ ఇంచార్జి డా. వెంకటేశ్వర్ రావు, డా. కనక లక్ష్మి భద్రాచలం మెడికల్ ఆఫీసర్లు, ఆయుష్ స్టాఫ్, యోగ ఇంస్ట్రక్టర్లు మరియు జూనియర్ డాక్టర్లు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు. హెల్త్ క్యాంపు విజయవంతంగా నిర్వహించుటకు సహాకరించిన పెన్షనర్ ఆఫీస్ పెద్దలకు భద్రాద్రి ప్రజలకు ఏరియా పెద్దలకు, ఎలక్ట్రానిక్, మీడియా మిత్రులకు మా ధన్యవాదములు తెలిపారు. ఈ యొక్క శిబిరం లో అక్యూపెంక్చర్, డైట్ కౌన్సిలింగ్, యోగ థెరపీ, ఫిజియో థెరపీ సేవలను అందించారు. మొండి మరియు దీర్ఘకాలిక వ్యాధులకు చికిత్స నేచర్ క్యూర్ హాస్పిటల్, హైద్రాబాద్ ఐ పీ మరియు ఒ పీ సేవలను ఉపయోగించు కోవాలని తెలియజేసారు.

# సికే న్యూస్ కథనానికి స్పందించిన అధికారులు




- ఏన్కూరులో మురుగు నీటి సమస్యకు చెక్..
- అధికారుల తనిఖీ, డ్రైనేజీ పనులు ప్రారంభం

**సికే న్యూస్ ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు జనవరి 27 2026:** ఖమ్మం జిల్లా ఏన్కూరు మండల కేంద్రంలో ముత్తూట్ ఫైనాన్స్ ఆఫీసు ఎదురుగా ఉన్న సందులో నెలలుగా ప్రజలను ఇబ్బంది పెడుతున్న మురుగు నీటి సమస్యపై అధికారులు స్పందించారు. సీకే న్యూస్‌లో కథనం ప్రసారమైన వెంటనే సంబంధిత శాఖ అధికారులు సంఘటనా స్థలాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు.

స్థానిక ప్రజలతో మాట్లాడిన అధికారులు, ఇళ్ల నుంచి వెలువడుతున్న మురుగు నీరు రోడ్డుపై నిల్వ ఉండటంతో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. దుర్వాసన, దోమల బెడద, అనారోగ్యాల ప్రమాదంపై స్థానికులు అధికారులకు తమ గోడును వివరించారు.

ఈ సందర్భంగా అధికారులు తక్షణ చర్యలుగా మురుగు నీరు నిల్వ కాకుండా తాత్కాలిక మార్గం ఏర్పాటు చేయడంతో పాటు, శాశ్వత పరిష్కారంగా డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభించారు. జేసీబీ సహాయంతో కాలువ తవ్వకాలు చేపట్టి, మురుగు నీరు సక్రమంగా వెళ్లేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

అధికారులు మాట్లాడుతూడ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ సమస్యను నిర్లక్ష్యం చేయబోమని, త్వరితగతిన డ్రైనేజీ పనులు పూర్తి చేసి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. అలాగే శుభ్రత చర్యలు, బ్లీచింగ్ పౌడర్ చల్లడం, దోమల నివారణ కార్యక్రమాలు కూడా చేపడతామని వెల్లడించారు.

ఎన్నాళ్లుగా సమస్యతో ఇబ్బంది పడుతున్న స్థానికులు అధికారుల స్పందనపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, పనులు పూర్తయ్యే వరకు పర్యవేక్షణ కొనసాగించాలని కోరుతున్నారు. సీకే న్యూస్ కథనంతో అయినా సమస్యకు పరిష్కారం దిశగా అడుగులు పడటంతో ప్రజలు ఊపిరి పీల్చుకుంటున్నారు.

## పారదర్శకమైన ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలి...



రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని..

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్), జనవరి 27,** రాష్ట్రంలో పారదర్శకమైన మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డి. జి. పి. శివధర్ రెడ్డి, ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు– కలెక్టర్లు, జిల్లా అదనపు కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, ఎన్నికల విభాగం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల లో ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయినప్పటి నుండి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందని, నామినేషన్ ప్రక్రియ, పోలింగ్ కేంద్రాలు, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాలు, జోనల్, నోడల్ అధికారులు, పర్యవేక్షణ బృందాలు, పి ఓ లు, ఎ పి ఓ లు, ఎన్నికల సిబ్బంది నియామకం ప్రతి అంశంలో జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమాలని ఖచ్చితంగా పాటించాలని, ఎన్నికల నిర్వహణలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలు, నామినేషన్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ఎన్నికలలో వినియోగించే బ్యాలెట్ బాక్సులు, సామాగ్రి, బ్యాలెట్ ప్రింటింగ్ కు అవసరమైన ఏర్పాట్లు, నామినేషన్ స్వీకరణ కేంద్రంలో ఏర్పాట్లు చేయాలని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేలా పర్యవేక్షించాలని, స్వేచ్ఛగా, నిర్భయంగా ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేందుకు అవసరమైన పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు.

ఈ వీడియో కాన్ఫిరెన్స్ కు ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరం నుండి జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో 60 డివిజన్లు, అశ్వరావు పేట మున్సిపాలిటీ పరిధిలో 22 వార్డులు, ఇల్లందు మున్సిపాలిటీ పరిధి లో 24 వార్డ్ లకు ఎన్నికల సంఘం నిబంధనలు మేరకు ఎన్నికల నిర్వహణకు పూర్తి సన్నద్ధంగా ఉన్నామని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా వెబ్ కాస్టింగ్, నోడల్ అధికారులు, జోనల్ అధికారులు, రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, పి ఓ లు, ఓ పి ఓల నియామకం, శిక్షణ, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని, అధికారుల సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో నాగలక్ష్మి,, మున్సిపల్ కమిషనర్ సుజాత, ఎన్నికల నోడల్ అధికారులు బాబురావు, త్రినాథ్ బాబు, రమేష్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన భవన్ లో జరిగిన సి ఎస్ ఆర్ సమ్మిట్ కార్యక్రమం...




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),జనవరి 27,** వివిధ విధాలుగా వివిధ శాఖల పరిధిలో జరుగుతున్న అభివృద్ధితో పాటు, అభివృద్ధి పనులకు మేము సైతం అంటూ, ముందు వరుసలో ఉంటామంటూ సి ఎస్ ఆర్ అధిపతులు, 27 కంపెనీలు భద్రాచలంలో గిరిజన భవన్ లో జరిగిన సి ఎస్ ఆర్ సమ్మిట్ స్టాళ్లను సందర్శించాయి ఈ కార్యక్రమానికి భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐ టి డి ఏ ప్రాజెక్ట్ అధికారిరాహుల్ ,అదనపుకలెక్టర్ పాల్గొన్నారు విద్యాశాఖ ,ఆరోగ్యశాఖ, వ్యవసాయ శాఖ , తదితర శాఖల స్టాళ్లను కంపెనీ అధిపతులు జిల్లా కలెక్టర్ తో పరిశీలించారు ముందుగా కార్యక్రమంలో శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలల ఆచార్యులు ఏర్పాటుచేసిన దీప జ్యోతి కార్యక్రమం అనంతరం కలెక్టర్ ,ఐటిడిఎ ప్రాజెక్టు ఆఫీసర్ అన్ని స్టాళ్లను పరిశీలించారు శ్రీ సరస్వతీ విద్యాపీఠం విభాగ్ అధ్యక్షులు దేవకి వాసుదేవరావు శ్రీ సరస్వతీ శిశు మందిరాల ,శ్రీ రామకృష్ణ విద్యాలయాల వివేకనంద ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ కు ప్రాతినిధ్య వహించారు ఈ సందర్భంగా విభాగ్ అధ్యక్షులు దేవకి వాసుదేవరావు మాట్లాడుతూ సర్వప్రాణి సేవ మాధవసేవనే అని కంపెనీల అధిపతులైన సంస్కర్తలకు తెలిపారు కంపెనీల అధిపతులు మాట్లాడుతూ అవసరమైన వారికి సహాయం చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు అవసరమైన చోట సహాయం చేయడానికి దీక్ష తీసుకున్న సిఎస్ఆర్ అధిపతులను వాసుదేవ రావు అభినందించారు జిల్లా కలెక్టర్ శ్రీ సరస్వతి శిశు మందిర్ ఆచార్యులను భద్రాచలంలో గోదావరి వద్ద ప్రతి వారం జరిగే దీపోత్సవ కార్యక్రమానికి పాఠశాల పిల్లలతో హాజరు కావాలని కోరారు ఈ కార్యక్రమంలో ఖమ్మం విభాగ్ లోని కొత్తగూడెం పాల్వంచ , భద్రాచలం, ములకలపల్లి,బూర్గంపాడు ఖమ్మం పాఠశాలల ప్రధానాచార్యులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## భారత రాజ్యాంగ రహిత, అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు స్థలం పరిశీలన,



**జనవరి 27 (సి కె న్యూస్) చేగుంట/** చేగుంట మండల్ పొలంపల్లి గ్రామంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట ఏర్పాటు కోసం గ్రామ ఉప సర్పంచ్ సత్య గౌడ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ సభ్యులతో కలిసి స్థలం సేకరణ ఏర్పాటు చేయడం జరిగింది, ఈ సందర్భంగా ఉప సర్పంచ్ మాట్లాడుతూ పొలంపల్లి గ్రామ బస్ స్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు కు అనుకూలమైన స్థలం బాగుంటుందని వారు అన్నారు, దీనికి గ్రామస్తులు అంగీకారం తెలపడంతో,విగ్రహ ఏర్పాటుకు పూర్తిగా తానే ఖర్చు ఆ మహనీయుని కోసం భరిస్తానని ఉపసర్పంచ్ సత్య గౌడ్ హామీ ఇచ్చారు, అందుకు అంబేద్కర్ యూత్ సభ్యులు మరియు దళిత సంఘాలు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబెర్ మైలారం రాజు, మాజీ సర్పంచ్ కొండి మల్లేశం, మాజీ ఉప సర్పంచ్ టప్ప దుర్గయ్య, టప్ప భాస్కర్,టప్ప భానుచందర్, కొండి లక్ష్మణ్,అంబేద్కర్ యూత్ అధ్యక్షులు కొండి మహేష్,కొండి సాయి, కొండి బాలకృష్ణ, కొండి బాల్ నర్సింలు, కొండి రవి,టప్ప స్వామి, కొండి రాము, టప్ప నవీన్, టప్పా మధు, కొండి ప్రదీప్, యాట శివ, సిహెచ్ నర్సింలు, సిహెచ్ కృష్ణ, చిన్న బోయిన శ్రీనివాస్, పులిమామిడి నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

## పల్లెర్ల జామ మసీద్ నూతన కమిటీ ఎన్నిక

- అధ్యక్షులుగా ఎస్కె రహీమ్




**సీకే న్యూస్ ఆత్మకూర్ యం రిపోర్టర్ షేక్ అజీజ్**
పల్లెర్ల గ్రామ ముస్లింలు జామ మసీద్ నూతన కమిటీ ఎన్నుకున్నారు అధ్యక్షులుగా ఎస్కె రహీమ్ ఎన్నికైన్నారు ఉపాధ్యక్షులుగా ఎస్కె హమీద్ ఎన్నికైనారు అనంతరం ఎస్కె రహీమ్ ని కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాపై నమ్మకంతో అధ్యక్ష బాధ్యతలు ఇచ్చారు మసీద్ అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పని చేస్తా మన ముస్లింల సమస్యలపై నిరంతరం కొట్లాడతా అని తెలిపారు నా ఎన్నికకు సహకరించిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమం లో కార్యదర్శి ఎస్కె జాఫర్ కోశాధికారి ఎస్కె ముస్తఫ్ఫా మెంబర్లు ఎస్కె జమాల్ కశిం మహబూబ్ అంజాద్ మదర్ యాకుబ్ జానీ హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయిలో ప్రొద్దుటూరు హై స్కూల్ ముందంజలో హవా చాటింది

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా గ్రామ పెద్దలు చేత ఘనంగా సత్కారం పొందిన దృశ్యం ప్రొద్దుటూరు హైస్కూల్లో స్టేట్ లెవల్లో ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమం అమలు చేయడంలో ప్రొద్దుటూరు హై స్కూల్ మొదటి స్థానంలో ఉన్నది ఈ కార్యక్రమాన్ని అమలు చేయడంలో కీలక పాత్ర పోషించిన చింతకాని ఎంఈఓ ప్రొద్దుటూరు హై స్కూల్ హెడ్మాస్టర్ శ్రీ ఎస్ రామారావు ని సర్టిఫికెట్ మెమొంటోతో ఘనంగా సన్మానించడం జరిగినది

అంతేకాకుండా

జిల్లా స్థాయిలో సైన్స్ ఫెయిర్ లో రెండో స్థానంలో బహుమతిని పొందడం జరిగినది గ్రేస్ పంజల్ మరియు గైడ్ టీచర్ గా వ్యవహరించిన ప్రొద్దుటూరు హైస్కూల్ ఉపాధ్యాయునిరాలు శ్రీమతి శ్రీ మృదుభాషిని మేడం గారిని సర్టిఫికెట్ మెమొంటో తో ఘనంగా సత్కరించడం జరిగినది

అలాగే మండల స్థాయిలో సోషల్లో మొదటి స్థానంలో వచ్చిన లక్షణాచారి మరియు గైడ్ టీచరుగా వ్యవహరించిన శ్రీ కాజా మోహినుద్దీన్ గారిని సర్టిఫికెట్ మెమొంటోతో సత్కరించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీ మృదుభాషిని టి హరి ప్రసాద్ ఎస్.కె రజియా వి.సత్యనారాయణ రెడ్డి ధర్మరాజు ఎం శ్రీనివాసరావు జి రమణ లత కాజా మొయినుద్దీన్ సత్యవతి ఉషశ్రీ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు



# ఘనంగా టీబీజీకేఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జండా ఎగురావేసిన కాపుకృష్ణ.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 27 ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య ఆధ్వర్యం లో ఏరియాలోని గనులు అన్ని డిపార్ట్మెంట్ ల వద్ద యూనియన్ కార్యాలయాల వద్ద జనవరి 27వ తేదీ సోమవారం నాడు ఘనంగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించి టీబీజీకేఎస్ పథకాన్ని ఆవిష్కరించారు రామవరం లోని టీబీజీకేఎస్ యూనియన్ కార్యాలయము మరియు వీకే సి ఏం ఓపెన్ కాస్ట్, పీవీకే ల లో జెండా ఆవిష్కరించిన కాపుకృష్ణ ముఖ్య ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ 2003 జనవరి 27వ తేదీన టీబీజీకేఎస్ సంఘం ప్రొఫెసర్ జయశంకర్, కొప్పుల ఈశ్వర్ గారి చేతులమీదుగా ప్రారంభించబడిందని 23వ జన్మదిన గురువారం చేసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు సింగరేణిలో జాతీయ సంఘాలను కాదని టీబీజీకేఎస్ ను కార్మికులు తమ గుండెలకు హత్తుకున్నారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఎన్నో కొత్త హక్కులు తీసుకురావడంతో పాటు జాతీయ సంఘాలు పోగొట్టిన కారుణ్య నియామకలను తీసుకురావడం జరిగిందని దాని ద్వారా 17000 వేల ఉద్యోగాలు కార్మికుల పిల్లలు చేస్తున్నారని అన్నారు.
టీబీజీకేఎస్ కోరిక మేరకు కెసిఆర్ సింగరేణిలో కార్మికులకు ఎనలేని హక్కులు అందించడం జరిగిందని ముఖ్యంగా తెలంగాణ ఇంక్రిమెంటు , ఉచిత విద్యుత్తు, తల్లిదండ్రులకు కార్పొరేట్ ఉచిత వైద్యం లాంటి ఎన్నో సౌకర్యాలు అందించామన్నారు. గత రెండు సంవత్సరాలుగా సింగరేణిలో ఉన్న సంఘాలు సింగరేణి యాజమాన్యంతో కుమ్మక్కై కార్మికులను ఇబ్బంది పెడుతున్నాయని గెలిచినా యూనియన్స్ ప్రభుత్వం సింగరేణి ని రేవంత్ రెడ్డి భావ మరిది కి దోసి పెడుతుంటే సోద్యం చూస్తున్నాయి అని త్వరలో జరగనున్న సింగరేణి ఎన్నికలలో టీబీజీకేఎస్ ఘన విజయం సాధించి మరొక్కసారి సింగరేణి కార్మికుల హక్కుల సాధన తోపాటు ఆత్మ గౌరవాన్ని రక్షిస్తుందని గులాబీ జెండాకు తెలంగాణ అభివృద్ధి ప్రజల అభివృద్ధి ముఖ్యం అని ఇది మన జెండా తెలంగాణ జెండా అని దీనిని ఆదరించాలని కోరారు.
ఈ సందర్భంగా కార్మికులందరికీ స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బోరింగ్ శంకర్ సెంట్రల్ కమిటీ మెంబర్ కాగితపు విజయ్ కుమార్, అరుణ్ ఫిట్ సెక్రటరీలు రాజకుమార్, వెంకటేశ్వర్లు, సంతోష్, ఆంజనేయులు, రాజేష్, సుధాకర్, అనుదీప్, బాలాజీ, అశోక్,కోటేశ్వరరావు, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## కనపర్తి మాతృమూర్తి కి నివాళి.



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.డి సి ఈ బి సెక్రటరీ, నాగులవంచ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు కనపర్తి వెంకటేశ్వర్లు మాతృమూర్తి కనపర్తి వీరమ్మ (90) మృతదేహంపై బి ఆర్ ఎస్ నాయకులు వంకాయలపాటి సత్యనారాయణ, ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ పెన్షనర్స్అసోసియేషన్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్అంబటి శాంతయ్యలు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

## 5 రోజుల బ్యాంకింగ్ విధానాన్ని తక్షణం అమలు చేయాలని భారీ ర్యాలీ...



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 27,కొత్తగూడెం నియోజకవర్గం సూపర్ బజార్ నందు 05 రోజుల బ్యాంకింగ్ విధానంను వెంటనే అమలు చేయాలనే డిమాండ్‌తో ఈ రోజు కొత్తగూడెం పట్టణంలో బ్యాంకు ఉద్యోగులు భారీర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో వివిధ బ్యాంకులకు చెందిన అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ర్యాలీని ఉద్దేశించి కే . శ్రీకాంత్, ప్రాంతీయ కార్యదర్శి, ఎస్‌బీఐ ఆఫీసర్స్ అసోసియేషన్,భవానీ శంకర్, కార్యదర్శి, ఎస్‌బీఐ యూనియన్, ఈ. శాంతి, ఆర్గనైజింగ్ సెక్రటరీ, , టి సీ సి బి ఈ ఏ, వి. కృష్ణారావు, కార్యదర్శి, డీసీసీబీ, శ్రీకాంత్, కార్యదర్శి, యూనియన్ బ్యాంక్ కొత్తగూడెం మాట్లాడారు. బ్యాంకు ఉద్యోగులపై పెరుగుతున్న పని భారం తగ్గించి, పనివ్యక్తిగత జీవన సమతుల్యత సాధించేందుకు 5 రోజుల బ్యాంకింగ్ విధానం అత్యవసరం అని వారు స్పష్టం చేశారు. ఇది ఉద్యోగులకే కాకుండా ప్రజలకు కూడా మేలు చేసే నిర్ణయమని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి డిమాండ్‌ను అమలు చేయాలని కోరారు.

## పేదరికం నిర్మూలన దిశగా ఉద్యమం ప్రారంభిస్తాం.



ఎరుకల కుటుంబ సభ్యులు
ఎరుకల సంఘం రాష్ట్ర నాయకులు.

సికే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 27. తేదీ 26 - 01 - 2026 ఉదయం 11 గంటలకు నుండి సాయంత్రం 5 గంటల వరకు సూర్య లోక్ కాంప్లెక్స్ ఆబిడ్స్ హైదరాబాద్ లో ఆల్ ఇండియా ఎరుకల హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ ఆదేశంతో.......

రాష్ట్ర మహిళా కమిటీ సమావేశం నిర్వహించడ మైనది. ఈ సమావేశానికి బొలుగుల భాగ్య ఎరుకల రాష్ట్ర అధ్యక్షురాలు అధ్యక్షతన మరియు అంగిడి రజిత ఎరుకల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు మాన్యులు వలిగి ప్రభాకర్ ఎరుకల గారు పాల్గొని మాట్లాడుతూ...ఆదివాసి ఎరుకల మహిళలు ఒక్క పిలుపుతో ......రాష్ట్ర నలుమూలల నుండి సుమారు 200 మంది మహిళలు పాల్గొన్నందుకు అభినందనలు. తెలియజేశారు .

ప్రతి ఆదివాసి ఎరుకల మహిళా సోదరీమణులను పరిచయం చేసుకున్న అనంతరం మాట్లాడుతూ....

తెలంగాణ రాష్ట్రంలో సుమారు 50 వేలకు పైగా ఉన్న ఆదివాసి ఎరుకల కుటుంబాలు ఉంటే వారికి సరైన చదువు , సంపద లేక రాజకీయంగా ,ఆర్థికంగా వెనుకబడి అభివృద్ధికి ఆమడ దూరంగా ఉన్నారని తెలిపారు.
నేటికీ రాజ్యాంగం అమలై 77 సంవత్సరాలు దాటినా.... ఎన్ని ప్రభుత్వాలు మారినా....!!! ఆదివాసి ఎరుకల ప్రజల బతుకులు మాత్రం మారడం లేదని తీవ్రంగా విమర్శించారు . తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రతి ఆదివాసి ఎరుకల కుటుంబాల మహిళలు ఆర్థికంగా ఎదిగితేనే మన బతుకులు మారుతాయని ఆవేదన వ్యక్తం చేశారు.

పురుషులలో సమానంగా ఉన్న మహిళలు వంటింటికే పరిమితం కాకుండా చదువుకొని జ్ఞానవంతులై ఆర్థికంగా, రాజకీయంగా సామాజికంగా, సాంస్కృతికంగా ఎదగాలని తెలియజేశారు.

భారతదేశంలో మొట్టమొదటి సారిగా చదువుకున్న మన చదువుల తల్లి సావిత్రిబాయి పూలే గారి స్ఫూర్తితో ముందుకు పోవాలని తెలియజేశారు.

రాబోయే కాలంలో ఆదివాసి ఎరుకల మహిళలకు పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ఉద్యమిస్తామని తెలిపారు.

భవిష్యత్తులో ఏ ఒక్క ఆదివాసి ఎరుకల మహిళ ఎవరి మీద ఆధారపడకుండా స్వయం శక్తితో తమ కాళ్లపై తామే ఎదిగే కార్యక్రమం రాబోతుందని తెలిపారు.

మళ్లీ ఫిబ్రవరి మాసంలో సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జాతీయ ,రాష్ట్ర నాయకులు నాయకులు దేవరాయ సాయిలు ఎరుకల
రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ
మానుపాటి కృష్ణ ఎరుకల తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ,మానుపాటి రవి ఎరుకల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
దాసరి కిషన్ ఎరుకల ఉద్యోగ సంఘం జాతీయ కన్వీనర్
గరికే శ్రీనివాస్ ఎరుకల , చా కొజుఖీ జాతీయ ప్రధాన కార్యదర్శి ,కూతాటి నరసింహ ఎరుకల ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ,వజ్జగిరి అంజయ్య ఎరుకల రాష్ట్ర ఉపాధ్యక్షులు
, వొలుగుమాను బలరాం ఎరుకల రాష్ట్ర ఉపాధ్యక్షులు
రుద్రాక్ష భాస్కర్ ఎరుకల , రాష్ట్ర ఉపాధ్యక్షులు
వెలుగు వెంకటయ్య ఎరుకల రాష్ట్ర ఉపాధ్యక్షులు
బిజిలి శ్రీనివాస్ ఎరుకల. రాష్ట్ర ఉపాధ్యక్షులు
కట్ట రాజు ఎరుకల రాష్ట్ర ఉపాధ్యక్షులు
బిజిలి దేవేందర్ ఎరుకల
మానుపాటి సోమలక్ష్మి ఎరుకల ఎరుకల మహిళ కమిటీ సీనియర్ నాయకురాలు పుట్ట బంతి మంగ ఎరుకల రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మానుపాటి సంపత్ ఎరుకల న్యాయవాది
అంగిడి మల్లమ్మ ఎరుకల తదితరులు పాల్గొన్నారు
సామాజిక ఉద్యమాభి వందనాలతో.......
రాష్ట్ర మహిళా కమిటీ
తెలంగాణ

## త్రీ శక్తి క్షేత్రంలో 12వ బ్రహ్మోత్సవం ఉత్సవాలు ఐదవ రోజు.

సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 27.శ్రీ హరిహర త్రిశక్తి క్షేత్రం 12 వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా 5వ రోజు శ్రీ చక్ర నవావరణార్చన, దుర్గాహోమం, వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి అభిషేకం, విశేష విబూతి అర్చన, సుబ్రహ్మణ్యేశ్వర సహస్రనామార్చన నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవార్లను భక్తి శ్రద్ధలతో దర్శించుకున్నారు. దేవాలయ నిర్వహకులు భక్తులందరికీ అన్నసంతర్పణ చేశారు. ఉదయం శ్రీమతి రాజ్యలక్ష్మి బృందంవారిచే నవావరణ కృతులు కార్యక్రమం నిర్వహించబడినది.

## పేద కుటుంబానికి అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి




అన్వర్ పాషాకు రూ.2.20 లక్షల చెక్కు అందజేత
మంత్రి పొంగులేటి చొరవతో ఆర్థిక వెసులుబాటు

సికె న్యూస్ ప్రతినిధి ఏదులాపురం మున్సిపాలిటీ : అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేద కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) భరోసానిచ్చింది. ఏదులాపురం మున్సిపాలిటీ రెండో వార్డుకు చెందిన షేక్ అన్వర్ పాషా కుమారుడు ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం భారీగా ధనం వెచ్చించారు. ఈ విషయాన్ని స్థానిక యూత్ కాంగ్రెస్ నాయకుడు ఏనుగు మహేష్.. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకెళ్లి సీఎంఆర్ఎఫ్ దరఖాస్తు చేయించారు. మంత్రి సిఫారసుతో ప్రభుత్వం నుంచి రూ.2,20,000 మంజూరయ్యాయి. మంగళవారం మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఇన్‌ఛార్జి తుంబూరు దయాకర్‌రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారుడు అన్వర్ పాషా ఈ చెక్కును అందుకున్నారు. కష్టకాలంలో తమ కుటుంబాన్ని ఆదుకున్న మంత్రికి, సహకరించిన నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## కార్పొరేషన్‘పై పట్టు సాధిస్తున్న సిపిఐ

- కమ్యూనిస్టు పార్టీలో భారీ చేరికలు
- 50, 43 డివిజన్ల నుంచి 110 కుటుంబాలు చేరిక
- సర్వశక్తులొడ్డి కొత్తగూడెం కార్పొరేషన్‘ను కైవసం చేసుకుందాం....
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా....




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), జనవరి27, కొత్తగూడెం కార్పొరేషన్‘పై సిపిఐ రోజురోజుకు పట్టు సాధిస్తుంది. గత గులాబీ హవాలోనూ కొత్తగూడెం మున్సిపాలిటీలో ఎనిమిది ప్రధానమైన వార్డులు సాధించి సత్తాచాటిన సిపిఐ అసెంబ్లీ ఎన్నికల అనంతరం కొత్తగూడెం,పాల్వంచ పట్టణాల్లో పరిధిలో మరింత బలం పెంచుకుంది. కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో సిపిఐ మరింత దూకుడు పెంచింది. శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు చొరవతో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, పార్టీ శ్రేణులు అందిస్తున్న సేవలు పార్టీ మరింత బలోపేతానికి బాటలు వేస్తున్నాయి. ఈ నేపథ్యంలో కొత్తగూడెం డివిజన్ పరిధిలోని చేరికల పరంపర కొనసాగుతుండగా మంగళవారం జిల్లా కార్యాలయం శేషగిరిభవన్‘లో జరిగిన కార్యక్రమంలో కార్పొరేషన్ పరిధిలోని 50, 43 డివిజన్ల చెందిన 110 కుటుంబాలు జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా సమక్షంలో సిపిఐలో చేరాయి. కొత్తగూడెం పట్టణ పరిధిలోని రామాటాకీస్ ఏరియా 50వ డివిజన్ కు చెందిన యెర్ర రాజు, తండూరి అరుణ్, కోసరబోయిన రమేష్, అజయ్, సలీం, శ్రీను, చంటి నేతృత్వంలో 60 కుటుంబాలు సీపీలో చేరగా, పాల్వంచ పట్టణంలోని నెహ్రూనగర్ 43వ డివిజన్ కు చెందిన వెంకటేష్, అవినాష్, ప్రశాంత్, మురళి కృష్ణ, నాగమణి, వెంకటేశ్వర్లు నేతృత్వంలో 50 కుటుంబాలు సిపిఐలో చేరాయి. వీరికి సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా ఎర్ర కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో సిపిఐకి ఎదురు లేదని, త్వరలో జరగనున్న కార్పొరేషన్ ఎన్నికల్లో 60 డివిజన్లనుంచి ప్రజాదరణ ఉన్న అభ్యర్థులను ఎంపికచేసి పోటీకి సిద్ధం చేశామన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గరాసి వెంకటేశ్వర్లు, సలిగంటి శ్రీనివాస్, వుప్పుశెట్టి రాహుల్, ఎస్ కె ఫహీమ్, పిడుగు శ్రీనివాస్, యాంత్ర మహేష్, బోయిన విజయకుమార్, దాసరి శ్రీనివాస్, నరేందర్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## కలలు కనండి.. వాటిని సాకారం చేసుకోండి..

- విద్యార్థులకు కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి పిలుపు
- సాగర్ గ్రామర్ స్కూల్‌లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ ముగింపు వేడుకలు



సి.కే న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్ :విద్యార్థులుగా కలలు కనండి వాటిని. సాకారం. చేసుకునేందుకు పట్టుదలతో చదవాలని ఉప్పల్ కార్పొరేటర్ మందుముల. రజితాపరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఇదే మాట మహానుభావుడు అబ్దుల్ కలాం ఆనాడే అన్నారని గుర్తు చేశారు. ఉప్పల్‌లోని సాగర్ గ్రామర్ స్కూల్‌లో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం రాత్రి నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ మందుముల,రజితాపరమేశ్వర్‌రెడ్డి హాజరై మాట్లాడారు,నేటి సమాజంలో అన్ని రంగాలలో పోటీ పెరిగిందని దానిని అధికమించేలా విద్యార్థులు చదువుకోవాలని ఈ సందర్భంగా,రజితాపరమేశ్వర్‌రెడ్డి సూచించారు, మనం పోటీ పడాల్సింది. ప్రపంచంతోనేనన్నారు. అందుకు మీలాంటి విద్యార్థులే సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. అందుకే సీఎం రేవంత్‌రెడ్డి గారు రాష్ట్రంలో అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యా సంస్థలను తీర్చిదిద్దుతున్నారని గుర్తు చేశారు. ఒకప్పుడు విద్య కొందరికే అందుబాటులో ఉండేదన్నారు. కానీ, నేడు అందరికీ విద్యను అందుబాటులోకి తెచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాలకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సాగర్ గ్రామర్ స్కూల్ ప్రిన్సిపాల్ బట్కిరి ధన్నాగర్,స్వప్న ,గొరిగే మల్లేష్ గారు,సల్లా ప్రభాకర్,మంద సుమన్ రెడ్డి,పూజల హనుమత్,రఘు గుప్తా ,ప్రశాంత్ రెడ్డి , బాబీ,రంగుల శేఖర్,చిన్న పాల్గొన్నారు

## గ్రామంలో నర్సరీ (పల్లెప్రకృతి వనం) ప్రధాన పాత్ర పోషిస్తుంది - సర్పంచ్ చాపలమడుగు వీరబాబు



సి.కె న్యూస్, చింతకాని ప్రతినిధి:చింతకాని మండలం పరిధిలో తిరుమలాపురం గ్రామంలోని గ్రామ పంచాయతీలలో నర్సరీ (పల్లె ప్రకృతి వనం/నారుమడి) ప్రధాన పాత్ర పోషిస్తుంది, ఇది పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామ పచ్చదనాన్ని పెంచడానికి తోడ్పడుతుంది. స్థానికంగా అవసరమైన మొక్కలను (పండ్ల, నీడ, పూల మొక్కలు) పెంచి, హరితహారం వంటి కార్యక్రమాల ద్వారా నాటడానికి, గ్రామ సుందరీకరణకు, ఉపాధి కల్పనకు, వేసవిలో వడగాలుల నుండి రక్షణకు ఇవి ఎంతగానో సహాయపడతాయి. మా గ్రామ పంచాయతీ నుండి 3000 మొక్కలు పెంచే పాలిథిన్ బ్యాగుల నింపి పద్ధతుల ద్వారా ఆరోగ్యకరమైన మొక్కలను పెంచి, హరితహారం వంటి కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ చేపట్టారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు, మేట్ మడిపల్లి రామకృష్ణ, మడిపల్లి సైదులు, సూర్నాకంటి రాములు, మడుపల్లి కోటయ్య, మరీదు నాగభూషణం, ఐతం వెంకయ్య,భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా అంబేద్కర్ విగ్రహం ముందు 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు

- జాతీయ జెండాను ఎగరవేసిన స్వేరో మధిర నియోజకవర్గ అధ్యక్షులు సోంపాంగు శ్యామ్ సుందర్ స్వేరో...



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. ప్రతి ఒక్కరూ రాజ్యాంగం విలువలను కాపాడేందుకు కృషి చేయాలి దేశంలో ప్రతి పౌరుడికి హక్కులు కాపాడేందుకు రాజ్యాంగం అన్ని ఏర్పాటు చేసిందని కోలేటి నాగేశ్వరరావు అన్నారు.చింతకాని మండలం నాగులవంచ రైల్వే కాలనీ దగ్గరలో అంబేద్కర్ విగ్రహం ముందు ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని మధిర స్వేరో కమిటీ ఆధ్వర్యంలో మువ్వెన్నెల జాతీయ జెండాను ఎగరవేసిన స్వేరో మధిర నియోజకవర్గ అధ్యక్షులు సోంపొంగు శ్యామ్ సుందర్ స్వేరో ఈ సందర్భంగా మాట్లాడుతూ,,భారత రాజ్యాంగం ప్రమాదంలో ఉంది మనువాదులు రాజ్యాంగాన్ని మార్చేందుకు ప్రయత్నిస్తున్నారు భారత రాజ్యాంగం అణగారిను వర్గాల హక్కుల కోసం స్త్రీలు స్వేచ్ఛ స్వాతంత్రం వారికి విద్య హక్కు ఆస్తిలో హక్కు భారత రాజ్యాంగం ఇచ్చిందని పేద వర్గాలకు విద్యను అందించింది అని తెలిపారు. ప్రజలకు భావవ్యక్తీకరణ స్వేచ్ఛను కల్పించింది భారత రాజ్యాంగం ద్వారానే అని తెలియజేశారు. 1950, జనవరి 26వ తేదీన గణతంత్ర దేశంగా ఆవలభిందించిందన్నారు.ప్రపంచంలో కల్లా అతిపెద్ద రాజ్యాంగం దేశమని దానివల్లే ప్రజలు స్వేచ్ఛగా జీవించడానికి హక్కులు వచ్చాయన్నారు.ఈ కార్యక్రమంలో అప్పారావు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బోధించు సమీకరించు పోరాడు అని మన హక్కులను తెలుపుతూ అన్నారు. సిపిఎం పార్టీ రెండవ శాఖ ప్రధాన కార్యదర్శి అప్పారావు, ఐక్య రైతు సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి కోలేటి నాగేశ్వరరావు, కృష్ణయ్య కోప్పూరి నవీన్ స్వేరో , నాగేశ్వరరావు స్వేరో, రాజేష్ స్వేరో, నవీన్ స్వేరో, రవికుమార్ స్వేరో తదితరులు పాల్గొన్నారు.

## సి కె న్యూస్ తెలుగు దిన పత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన సర్పంచ్ పర్చ రామచంద్రరావు.



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని మండలం

చిన్నమండవ గ్రామ సర్పంచ్ పర్చ రామచంద్రరావు సికె న్యూస్ దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్రిక అనేది ప్రజల పక్షాన ఉంటూ , ప్రజలకు వారధిగా పనిచేస్తుందని ప్రభుత్వ పథకాలను ప్రజలు అందేలా పత్రికలు పనిచేస్తాయని అన్నారు. సీకే న్యూస్ దినపత్రిక ద్వారా వార్తలు ప్రజలకు దగ్గరగా చేరువవుతున్నాయని సీకే న్యూస్ దినపత్రిక రిపోర్టర్ గుడిది పిచ్చయ్య అభినందించారు.. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తంగిరాల మాధవి, వార్డ్ మెంబర్స్ శ్యాంకురి రామారావు ,గుండ్ల బేబీ రాణి , గుండ్ల అనిల్ కుమార్ , సోంపోగు రమణమ్మ, గుండ్ల కళ్యాణి, గుండ్ల భద్రమ్మ, కాసీమల కిరణ్ , కాశీమాల సరిత పర్చగాని వెంకటరాములు పాల్గొన్నారు..

# స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు...

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- మునిసిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను వెల్లడించిన జిల్లా కలెక్టర్



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జనవరి- 28
జిల్లాలో మునిసిపల్ ఎన్నికలు స్వేచ్ఛ, న్యాయబద్ధంగా నిర్వహించడానికి పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. రాష్ట్రంలో 7 మునిసిపల్ కార్పొరేషన్లు, 116 మునిసిపాలిటీలలో ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల కమీషన్ మంగళవారం నోటిఫికేషన్ జారీచేసినట్లు కలెక్టర్ తెలిపారు. దీనిలో భాగంగా జిల్లాలోని 5 మునిసిపాలిటీలు (ఏదులాపురం, వైరా, మధిర, కల్లూరు, సత్తుపల్లి) లలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఎన్నికలు జరగనున్న 5 మునిసిపాలిటీల్లో ఎలక్టోరోల్ సంబంధ 417 అభ్యంతరాలు రాగా, అన్నిటినీ పరిష్కరించినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని 5 మునిసిపాలిటీల్లో 117 వార్డులు ఉన్నట్లు, 242 పోలింగ్ కేంద్రాల ఏర్పాటుచేసినట్లు తెలిపారు. సత్తుపల్లి మునిసిపాలిటిలో 28830, మధిరలో 25679, వైరా లో 24689, ఏదులాపురంలో 45256, కల్లూరు మునిసిపాలిటీలో 18866 మంది ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకొనున్నట్లు తెలిపారు.

ఎన్నికల నిర్వహణకు 55 మంది ఆర్వో లు, 55 మంది ఏఆర్వో లు, 291 మంది పిఓ లు, 948 మంది ఓపిఓ లు, 26 మంది జోనల్ అధికారులు, 10 ఫ్లయింగ్ స్క్వాడ్, 10 ఎస్ఎస్టి టీములు సిద్ధం చేశామన్నారు. ఎన్నికల ఖర్చు నిఘాకు 5 గురు వ్యయ పరిశీలకులను , 2 సభ్యుల అకౌంటింగ్ టీములతో నియమించామన్నారు.

డిస్ట్రిబ్యూషన్, రిషిప్షన్, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలను గుర్తించి, అన్ని ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. నామినేషన్ల స్వీకరణకు ఏదులాపురం మునిసిపాలిటీలో 13, కల్లూరు లో 7, మధిర లో 8, సత్తుపల్లి లో 8, వైరా మునిసిపాలిటీలో 7 మొత్తం 43 నామినేషన్ స్వీకరణ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. నామినేషన్ కేంద్రాల్లో, పోలింగ్, కౌంటింగ్ కేంద్రాల్లో సిసి కెమెరాల ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణకు ఏదులాపురానికి 166, కల్లూరు కు 96, సత్తుపల్లి కి 113, మధిర కు 106, వైరా కి 99 బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేసినట్లు తెలిపారు. 5 మునిసిపాలిటీల్లోని 242 పోలింగ్ కేంద్రాల్లో 25 సెన్సిటివ్, 33 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి, భద్రతా చర్యలు పటిష్టం చెందినట్లు కలెక్టర్ అన్నారు. పటిష్ట భద్రత చర్యలు చేపడుతున్నట్లు, 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు కలెక్టర్ అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి వెంటనే అమలులోకి వస్తుందని కలెక్టర్ అన్నారు. ఎన్నికలు స్వేచ్ఛ గా, న్యాయబద్ధంగా, ప్రశాంతంగా నిర్వహణకు అన్ని వర్గాల వారు సహకరించాలని కలెక్టర్ అన్నారు.

## ప్రశాంత, పచ్చని, ప్రగతిశీల నగరంగా ఖమ్మం...



- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- రోడ్ల విస్తరణతోనే సుందర నగరం
- నగరంలోని 36వ డివిజన్ లో రజక భవన్ నిర్మాణానికి శంఖుస్థాపన, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ప్రారంభోత్సవం చేసిన మంత్రి తుమ్మల

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జనవరి - 28:ప్రశాంత, పచ్చని, ప్రగతిశీల నగరంగా ఖమ్మం రూలకల్పనకు అన్ని చర్యలు చేపట్టనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం స్థానిక 36వ డివిజన్ లో 63 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న రజక భవన నిర్మాణ పనులకు శంఖుస్థాపన, రూ. 2.43 కోట్ల వ్యయంతో నిర్మించిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనానికి మంత్రి ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, నగరంలో అన్ని మౌలిక సదుపాయాల కల్పన చేస్తున్నట్టు తెలిపారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డాక్టర్స్, సిబ్బందిని పెంచి, 12 గంటలు వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజారోగ్యం కోసం పట్టణ పీ.హెచ్.సీ. ల ఏర్పాటు చేశామన్నారు. పట్టణ పి.హెచ్.సి. లతో జిల్లా కేంద్ర ఆసుపత్రికి లోడ్ తగ్గుతుందని అన్నారు. ఆరోగ్య కేంద్ర సేవలు పూర్తి స్థాయిలో వినియోగించుకుంటే మధ్య తరగతి, పేద వారికి ఉపయోగం కలుగుతుందని అన్నారు.

కోట్ల రూపాయలు ఉన్నా రహదారులు ఇరుకుగా ఉంటే ఏమి ఉపయోగం లేదని, జనాభాకు తగ్గట్టు రహదారుల విస్తరణ చేస్తే, వ్యాపారం బాగా ఉంటుందని, విలువ పెరుగుతుందని, నగరం అందంగా తయారవుతుందని తెలిపారు. రోడ్ల విస్తరణతోనే మీ ఆస్తులకు విలువ ట్రాఫిక్ ఇబ్బందులు ఉండవని మంత్రి అన్నారు. కస్బా బజార్ విస్తరణతో బ్రాండెడ్ షో రూమ్ లు వచ్చాయని తెలిపారు. చుట్టుపక్కల జిల్లాల వారు ఖమ్మం లో నివసించేలా మౌలిక సదుపాయాల కల్పన చేయాలన్నారు. విస్తరణలో కోల్పోయిన వారికి అన్ని విధాలా న్యాయం చేస్తామని అన్నారు. ఖమ్మం నగరంలో అన్ని కులాలు, వర్గాల వారు సామరస్య జీవనం ఉండేలా ఖమ్మం నగరాభివృద్ధి చేయాలని మంత్రి అన్నారు.

ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రామారావు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, కార్పొరేటర్లు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సంక్షేమానికి 100 కోట్లు ఖర్చు చేశాం..

- రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు
- దివ్యాంగులకు అన్ని విధాలుగా అండగా ఉంటాం
- మధిర నియోజకవర్గ పరిధిలో దివ్యాశీగులకు రిట్రోఫిటెడ్ మోటారు వాహనాల పంపిణీ చేసిన డిప్యూటీ సీఎం

సికె న్యూస్ ప్రతినిధి మధిర, జనవరి- 28:దివ్యాంగుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని, గత ప్రభుత్వం పదేళ్ళలో చేయలేని పనులని, ఈ ప్రభుత్వం రెండేళ్లలోనే చేసిందని, అందులో భాగంగానే ఈ రెండేళ్లలో దివ్యాంగుల కోసం 100 కోట్ల రూపాయలని ప్రభుత్వం ఖర్చు చేసిందని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం మధిర నియోజకవర్గ కేంద్రంలో డిప్యూటీ సీఎం, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి దివ్యాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ

చదువుకుంటున్న దివ్యాంగులకు ఐపాడ్లు, కంప్యూటర్లు ట్యాబ్స్ ప్రజా ప్రభుత్వం అందిస్తోందన్నారు. తమది ప్రజల గురించి ఆలోచన చేసేటువంటి ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వమని అన్నారు. దివ్యాంగులకు ఎటువంటి సమస్యలు రాకుండా చూస్తామని, వారికి అవసరమైన అన్ని సంక్షేమ పథకాలను ప్రజా ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. దురదృష్టవశాత్తు అంగవైకల్యంతో పుట్టిన వారిని కూడా సమాజంలో మనతో పాటు ముందుకు నడిపించాల్సిన బాధ్యత మనందరి పైన ఉంది, దివ్యాంగుల గురించి సమాజంలో ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలని అన్నారు. దివ్యాంగులు కూడా అన్ని రంగాలలో రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. సమాజంలో ఇతరులు కన్నా ఎక్కువ అవకాశాలను, ఆసరాను దివ్యాంగులకు మనం అందించాలని అన్నారు. అంగవైకల్యంతో ఉన్నామన్న బాధ వారికి రాకుండా వారిని ప్రోత్సహించి ముందుకు తీసుకువెళ్లాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం ఈ ఆలోచన దిశగానే ముందుకు సాగుతోందని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఇర్రిగేషన్ ఎస్ఇ వాసంతి, విద్యుత్ ఎస్ఇ శ్రీనివాస చారి, ఆర్ అండ్ ఎస్ఇ యాకుబ్, జిల్లా సంక్షేమ అధికారిణి వేల్పుల విజేత, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ముజాహిద్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాస్, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహారావు, వ్యవసాయ శాఖ ఏడి విజయ చందర్, మధిర తహసీల్దార్ రాంబాబు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## హెడ్ కానిస్టేబుల్ నుండి ఎస్ఐ గా ప్రమోషన్......



సి.కె న్యూస్,చింతకాని ప్రతినిధి:చింతకాని మండలంలో హెడ్ కానిస్టేబుల్ గా సేవలందించిన ట్రాన్స్ఫర్ పై ఖమ్మం వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ ఏఎస్ఐగా ప్రమోషన్ పొందిన మా శ్రేయోభిలాషులు కరీముద్దీన్ కి హృదయపూర్వక ఆర్థిక శు భాకాంక్షలు సిపి చేతుల మీదుగా కంగ్రాట్యులేషన్స్ తెలియజేశారు.

## చింతకాని గిర్దవర్ కు కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం...



సి.కె న్యూస్,చింతకాని ప్రతినిధి :77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ లో విధి నిర్వహణలో విశిష్ట సేవలు అందించిన చింతకాని గిర్ధవర్ బి. జగదీష్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చేతులమీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు.

## కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు.....



సి.కె ,న్యూస్ చింతకాని ప్రతినిధి :గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఖమ్మం కలెక్టరేట్ సమాచార పౌర సంబంధాల శాఖ మరియు తెలంగాణ సాంస్కృతిక సారధి విభాగం నుంచి 2025 సంవత్సరంలో అత్యుత్తమ సేవలను అందించిన గుర్తింపుగా ప్రభుత్వ సంక్షేమ ప్రజా పాలన ప్రజా అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించినందుకు కళా రంగం ద్వారా విస్తృత సేవలు అందించినందుకు గాను ఖమ్మం జిల్లా కలెక్టర్ ఐఏఎస్ కలెక్టర్ గారి చేతుల మీదగా ఖమ్మం పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు అవార్డుతో పాటు

ప్రశంస పత్రం చింతకాని మండలం వందనం గ్రామమునకు చెందిన మునగాల వెంకటరత్నం అవార్డు అందుకున్నారు ఈ సందర్భంగా మండల అధికారులు గ్రామ ప్రజలు అభినందించారు

# చిన్నమండవ గ్రామంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చిన్నమండవ గ్రామ పంచాయతీ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలో చిన్న మండవ గ్రామ సర్పంచ్ పర్చ రామచంద్రరావు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించి ఎగరవేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్ల నేడు మనమంతా ప్రజాస్వామ్య వ్యవస్థలో వివిధ పదవుల్లో సేవలందించే అవకాశం కలిగిందని వారు తెలిపారు.

అంతకుముందు ధనవంతులకు ఓటు హక్కు ఉండేదని రాజ్యాంగం వలన 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కును కూడా కల్పించారని అన్నారు .గ్రామ ప్రజలకు 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో.. ఉపసర్పంచ్ తంగిరాల మాధవి. పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, వార్డ్ మెంబర్స్ శ్యామకూరి రామారావు , గుండ్ల బేబీ రాణి , గుండ్ల అనిల్ కుమార్ , సోంపోగు రమణమ్మ , గుండ్ల కళ్యాణి, గుండ్ల భద్రమ్మ, కాసిమాల కిరణ్, కాసిమాల సరిత,పర్చగాని వెంకట రాములు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జెట్టి రాంబాబు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు వసంత. గ్రామ పెద్దలు ప్రజలు... గణతంత్ర దినోత్సవాన్ని జాతీయ స్ఫూర్తితో ఘనంగా జరుపుకున్నారు.

# సి కె న్యూస్ తెలుగు దినపత్రిక 2026 క్యాలెండర్ ను ఆవిష్కరించిన జిల్లా పరిషత్ హెచ్ఎం రాంబాబు




**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** ప్రజల పక్షాన నిలబడి,ప్రజల సమస్యలను, నిజాలను నిర్భయంగా వెలుగులోకి తెచ్చే సి కే తెలుగు దినపత్రిక 2026 క్యాలెండర్ ను సోమవారం చింతకాని మండలం చిన్న మండవ గ్రామం హై స్కూల్ హెచ్ఎం రాంబాబు చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా హెచ్ఎం రాంబాబు మాట్లాడుతూ సి కె న్యూస్ తెలుగు దినపత్రిక విలేకరి గుడిది పిచ్చయ్య చింతకాని మండలం లో ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి చేరవేస్తూ ప్రజల కు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న గుడిది పిచ్చయ్య ను స్థానిక హెచ్ఎం రాంబాబు అభినందించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బ్రదర్ పర్చ కృష్ణయ్య ప్రధానోపాధ్యాయులు పుల్లారావు నాగేశ్వరరావు అంజిత్ ఖాన్ ఉపాధ్యాయులు.తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్య సేవలకు గౌరవం ఖమ్మం జిల్లా ఉత్తమ వైద్యాధికారికి అవార్డు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** ఖమ్మం జిల్లా ప్రజారోగ్య సేవల్లో విశిష్ట ప్రతిభ కనబరిచినందుకు జిల్లా ఉత్తమ జిల్లా వైద్యాధికారిగా (ఔజనూ) ఎంపికై ఘనత సాధించారు. ఈ సందర్భంగా గౌరవనీయులు ఖమ్మం జిల్లా కలెక్టర్ శ్రీ అనుదీప్ దురిశెట్టి ఐఏఎస్ చేతుల మీదుగా ఉత్తమ జిల్లా వైద్యాధికారి అవార్డును స్వీకరించడం గర్వకారణంగా నిలిచింది. ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా నిరంతరం అందించిన సేవలకు గాను ఈ గుర్తింపు లభించడం సంతసకరమని తెలిపారు. ఈ అవార్డు మరింత నిబద్ధతతో సేవలు అందించేందుకు ప్రోత్సాహాన్నిస్తుందని పేర్కొన్నారు

# తల్లాడ మండల స్థాయి సీఎం కప్ 2025-26 సెకండ్ ఎడిషన్ క్రీడలు.



**తల్లాడ, జనవరి 27 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:** తల్లాడ మండల స్థాయి సీఎం కప్ 2025- 26 సెకండ్ ఎడిషన్ క్రీడలకు తల్లాడ మండల ఎంపీడీవో శ్రీ శ్రీధర్ రాజు , తల్లాడ మండల ఎంపిఓ సురేష్ బాబు మరియు తల్లాడ మండల ఎంఈఓ చీ. దామోదర ప్రసాద్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలురకు 28న, బాలికలకు 29న ఇశీఅ దీశింఏశీ పాఠశాల నందు కబడ్డీ, కోకో, వాలీబాల్, యోగ, ఫుట్ బాల్, అథ్లెటిక్స్ క్రీడలు నిర్వహించాలని నిర్ణయించారు కావున క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులందరూ కూడా రిజిస్ట్రేషన్ ఫామ్ మరియు ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను తీసుకొని రావాలని సూచించారు.

# శ్రీ కనకదుర్గ అమ్మవారి ద్వితీయ వార్షికోత్సవ ఆహ్వాన కరపత్రం విడుదల



**సి కె న్యూస్ ఆత్మకూర్ యం రిపోర్టర్ శైక్ ఆజీజ్:** ఆత్మకూరు ఎం మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయం ద్వితీయ వార్షికోత్సవ ఆహ్వాన కరపత్రాన్ని ఈరోజు దేవాలయ ప్రాంగణంలో విడుదల చేశారు

ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటీసి మాజీ సర్పంచ్ ప్రతికంఠం పూర్ణచందర్ రాజు, మాజీ సర్పంచ్ బీసు చందర్ గౌడ్, గ్రామ ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్, వార్డు సభ్యులు గట్టు విశాల్ బండారు సత్యనారాయణ లోడి వెంకటయ్య, గందే సత్యనారాయణ, మరియు శివ స్వాములు, మాద నర్సయ్య, సుడి నర్సిరెడ్డి, బత్తిని శ్రీశైలం, నరసింహ, విజయ్, ఉపేందర్, సాయి, రవి చింటూ, వెంకటేష్ యాదగిరి,మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు

# మేడి బాల నరసయ్య ఉత్తమ సభార్డినేటర్ గా కలెక్టర్ ద్వారా ప్రశంస పత్రాన్ని పొందినందుకు భారతీయ జనతా పార్టీ సన్మానించడం జరిగింది



మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ ఆధ్వర్యంలో

**సి కె న్యూస్ ఆత్మకూర్ యం రిపోర్టర్ శైక్ ఆజీజ్:** ఆత్మకూరు ఎంఆర్ఓ కార్యాలయంలో ఉద్యోగ బాధ్యత నిర్వహిస్తున్న మేడి బాల నర్సయ్య గారు ఉత్తమ సబార్డినేటర్ గా కలెక్టర్ ద్వారా ప్రశంస పత్రాన్ని పొందినందుకు ఆత్మకూర్ భారతీయ జనతా పార్టీ మండల నాయకులు అభినందనలు తెలిపి నరు సన్మానించడం జరిగిందిలి ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి బండారు సత్యనారాయణ బీజేవైఎం మండల పార్టీ అధ్యక్షులు పైల ప్రశాంత్ గ్రామ శాఖ అధ్యక్షులు లోడి వెంకటయ్య బిజెపి నాయకులు మజ్జిగ లక్ష్మణ్ బబ్బూరి శివలింగం బండారు సాయి తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్




**అనకాపల్లి, సీకే న్యూస్ ప్రతినిధి జనవరి 27:** జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు 2026 లో భాగంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్ సేఫ్టీ వాక్ థాన్ కార్యక్రమం అనకాపల్లి పట్టణంలో ఘనంగా జరిగింది. ఈ వాక్ థాన్ ను ఎన్టీఆర్ జంక్షన్ నుండి ఫోర్ రోడ్ జంక్షన్ వరకు నిర్వహించగా, ఇందులో 500 మందికి పైగా విద్యార్థులు, ఎన్‌సీసీ కేడెట్లు, ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కోణతాల రామకృష్ణ, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ సంయుక్తంగా జెండా ఊపి ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు, క్రమ శిక్షణను పాటించి ప్రమాదాల నివారణకు సహకరించాలన్నారు. ప్రతి సంవత్సరం జిల్లాలో సుమారు 300 మంది రహదారి ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని, మరణిస్తున్న వారిలో ఎక్కువ మంది 18 నుండి 25 ఏళ్లలోపు యువత ఉండటం ఆందోళన కలిగిస్తోందన్నారు. హెల్మెట్ ధరించకపోవడం, సీట్ బెల్ట్ పెట్టుకోకపోవడం, పరిమితికి మించివేగం, మద్యంసేవించి వాహనం నడపడం, సెల్ ఫోన్ డ్రైవింగ్ చేయడం వంటి చిన్నపాటి అజాగ్రత్తలే ప్రాణాంతకమవుతున్నాయి అన్నారు. జిల్లాలో జీరో ఫటాలిటీ అంటే ఒక్కరు కూడా ప్రమాదాల్లో చనిపోకూడదనే లక్ష్యంతో రవాణా, పోలీస్, ఇంజనీరింగ్ వైద్య శాఖలు సమన్వయంతో పని చేయడానికి కృషి చేయాలనీ పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ రహదారి నిబంధనలు పాటించి, తమ ప్రాణాలను కాపాడుకోవాలని విజ్ఞప్తి చేశారు.

అనకాపల్లి ఎమ్మెల్యే కోణతాల రామకృష్ణ వాక్ థాన్ సందర్భంగా విద్యార్థులతో మమేక మై మాట్లాడారు. విద్యార్థులతో మాట్లాడుతూ, రోడ్డు భద్రత నియమాలను తమ కుటుంబ సభ్యులకు, పరిసరాల వారికి తెలియజేస్తూ అవగాహన కల్పించే బాధ్యత పిల్లలదేనని ప్రోత్సహించారు. కొంత మంది పిల్లలు ముందుకు వచ్చి తక్షణ ప్రసంగాలు ఇచ్చి రహదారి భద్రత పై అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. యువతే మార్పుకు చిహ్నమని, రహదారి భద్రత విషయంలో యువత నాయకత్వ పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. రోడ్డు ప్రమాద బాధితులను గోల్డెన్ అవర్ సమయంలో వైద్య సహాయం పొందేలా ఆసుపత్రికి చేర్చడం ద్వారా ప్రాణాలను కాపాడే రోడ్ సేఫ్టీ సూపర్ హీరోలుగా మారాలని విద్యార్థులను ప్రోత్సహించారు. జిల్లా రవాణా అధికారి జి. మనోహర్ మాట్లాడుతూ మానవ తప్పిదాల వల్లే 75 శాతం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణ పై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించేందుకు ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చే కార్యక్రమాలను చేపట్టామని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గాయని, గత ఏడాదితో పోలిస్తే ప్రమాదాల సంఖ్య 649కి తగ్గి 8% తగ్గుదల నమోదైందని, గాయాలు, మరణాల సంఖ్య కూడా తగ్గినట్లు చెప్పారు. ఇది జిల్లా కలెక్టర్ స్థాయి నాయకత్వంతో పాటు జిల్లా రోడ్ సేఫ్టీ కమిటీ చేసిన నిరంతర కృషి ఫలితమని, ముఖ్యంగా బ్లాక్ స్పాట్ల గుర్తింపు, అవసరమైన జాగ్రత్త చర్యలు, సరిదిద్దు పనులు చేయడం వల్ల ప్రమాదాల తగ్గుదల సాధ్యమైందన్నారు. విద్యార్థులతో మాట్లాడుతూ, రోడ్డు భద్రత నియమాలను తమ కుటుంబ సభ్యులకు, పరిసరాల వారికి తెలియజేస్తూ అవగాహన కల్పించే బాధ్యత పిల్లలదేనని ప్రోత్సహించారు. ఈ వాక్‌థాన్ కార్యక్రమం ద్వారా రహదారి భద్రత పై ప్రజల్లో చైతన్యం పెంపొందించడంతో పాటు, ముఖ్యంగా విద్యార్థులు, యువత, ప్రజల భాగస్వామ్యంతో రోడ్డు భద్రత, మన అందరి బాధ్యత అనే సందేశాన్ని సమాజానికి బలంగా చేరవేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ గవర కార్పొరేషన్ చైర్మన్ మల్లా సురేంద్ర, అదనపు ఎస్పీ దేవ ప్రసాద్, రెవిన్యూ డివిషనల్ అధికారి షేక్ ఐషా, ట్రైనీ డీఎస్పీ చైతన్య, ఆర్టీసి ప్రజా రవాణా అధికారి ప్రవీణ, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు రమణ, రాజన్న, ప్రవీణ్, గోపీ కృష్ణ, కాశీ విశ్వనాథం, అమృత కుమారి, గ్రీష్మ, కావ్య, హసీనా తదితరులు హాజరయ్యారు. కార్యక్రమంలో రవాణా శాఖ అధికారులు, పోలీస్ శాఖ అధికారులు, విద్యార్థులు, ఎన్‌సీసీ కేడెట్లు, ప్రజాప్రతినిధులు, సాధారణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జీవవైవిధ్య పరిరక్షణకు పర్యావరణ విద్య అవసరం.

- **అంతర్జాతీయ పర్యావరణ విద్యా దినోత్సవాన్ని జయప్రదం చేయండి.**
- **అంతర్జాతీయ స్వచ్ఛ విద్యుత్తు దినోత్సవం జయప్రదం చేయండి.**
- **ప్రతి ఒక్కరూ పర్యావరణ హితంగా జీవించాలి.**
- **జెవి రత్నం, వ్యవస్థాపక కార్యదర్శి, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ.**

**విశాఖపట్నం సీకే న్యూస్ ప్రతినిధి జనవరి 27:** జీవవైవిధ్య పరి రక్షణకు పర్యావరణ విద్య అవసరం అని గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం మద్దిలపాలెం లోని శ్రీ భావన విద్యా నికేతన్, అక్షర ఇంగ్లీష్ మీడియం విద్యా సంస్థలలో, అంతర్జాతీయ పర్యావరణ విద్యా దినోత్సవాన్ని, అంతర్జాతీయ స్వచ్ఛ విద్యుత్తు దినోత్సవం కార్యక్రమాలను గ్రీన్ సోల్జర్స్ తో గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రెండు దినోత్సవాలనూ ప్రపంచ వ్యాప్తంగా చాలా దేశాల్లో జనవరి 26న నిర్వహించడం జరుగుతుంది అన్నారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ హితంగా జీవించాలి అని కోరారు. వాతావరణ సంక్షోభాన్ని ప్రధానంగా వెలుగులోకి తీసుకువచ్చి, భద్రమైన, మరింత సహనశీలమైన, స్థిరమైన భవిష్యత్తును అందించే పరిష్కారాలపై దృష్టి సారించాలి అని కోరారు. ప్రజలు, భూమి, సమస్త జీవరాశి ప్రయోజనాల కోసం, స్వచ్ఛమైన, సమగ్రమైన పరివర్తన కోసం అవగాహన పెంచడానికి, కార్యాచరణను సమీకరించడానికి కృషి చేయాలని అన్నారు. క్లీన్ ఎనర్జీని స్వీకరించడం ద్వారా శీతోష్ణస్థితి వేడెక్కకుండా కృషి చేయాలని కోరారు. ప్రతి విద్యా సంస్థలో హరిత సైనికులను (గ్రీన్ సోల్జర్స్) ఏర్పాటు చేయడం ద్వారా వారానికి ఒకరోజు రెండు గంటల పాటు పర్యావరణ పరిరక్షణ కోసం విద్యార్థులు చేత కార్యక్రమాలు నిర్వహించాలని, నెలలో ఒక రోజు పర్యావరణ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ భావన విద్యా నికేతన్ లో నీలిమ, అక్షర ఇంగ్లీష్ మీడియం విద్యా సంస్థలో సునీత, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు మాట్లాడారు.

# అంగన్వాడీ కేంద్రం లో వస్తువుల పంపిణీ




**తల్లాడ, జనవరి 27 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్**
తల్లాడ మండలం తల్లాడ గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రం లో ఖమ్మం జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు ఏనుగు సుమన్ బాబు మేనకోడలు చిరంజీవి దేవి శ్రీ పుట్టిన రోజు సందర్భంగా సన్ రైజ్ అభ్యుదయ సేవా సమితి వైరా వారి ఆధ్వర్యంలో సుమారు 10 వేల రూపాయల విలువైన కుర్చీలు, చాపలు, వాటర్ క్యాన్, కుక్కర్ మొదలైన వస్తువులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తల్లాడ మండలం ఎంపీఓ ఏనుగు సురేష్ బాబు మాట్లాడుతూ ఈ సంస్థ ద్వారా అంగన్వాడీ కేంద్రాల్లో రోజువారీ ఉపయోగించే వస్తువులు పంపిణీ చేయటం అభినందనీయం అన్నారు. ఏనుగు సుమన్ బాబు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని, ఈ వస్తువులు పిల్లల కోసం మరియు గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పౌష్టికాహారం అందించేందుకు ఉపయోగకరంగా ఉంటాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మాలతీ దాస్, సంస్థ ప్రతినిధులు, అంగన్వాడీ టీచర్లు, సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సంగి వేంకటాద్రి విగ్రహం ఆవిష్కరణ



**సి కె న్యూస్ రిపోర్టర్ శైక్ ఆజీజ్:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం వెల్మజాల గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సంగి అలివేల భర్త క్రీస్తు శేషులు సంగీ వెంకటాద్రి యాదవ్ అకాల మృతి చెందడం జరిగింది ఈ సందర్భంగా అతని రెండవ సంవత్సరికం (ద్వితీయ వర్ధంతి)రోజున వెంకటాద్రి యొక్క విగ్రహం వారి కుమారుడు సంగి భరత్ యాదవ్ ప్రతిష్టాపించడం జరిగింది ఈ కార్యక్రమంలో గుండాల మాజీ ఎంపీపీ సంగి వేణు యాదవ్ వెల్మజాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంగి భాస్కర్ యాదవ్ సంగి బాలరాజు యాదవ్ నాగుల వెంకటనారాయణ యాదవ్ నాగుల సందీప్ యాదవ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# చింతకాని పోలీస్ స్టేషన్ లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా చింతకాని పోలీస్ స్టేషన్ లో జాతీయ జండా ను ఆవిష్కరించిన చింతకాని సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వీరేందర్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశభక్తి త్యాగం స్ఫూర్తి రాజ్యాంగ విలువలను గుర్తు చేస్తూ ప్రతి పోలీస్ అధికారి దేశ అభివృద్ధికి తన వంతు బాధ్యతగా కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు

ఈ యొక్క కార్యక్రమంలో ఏఎస్ఐ లక్ష్మణరావు చౌదరి ఏఎస్ఐ సువర్ణబాబు పోలీస్ సిబ్బంది అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గోరు వెచ్చని నీటిలో నిమ్మరసం తాగే అలవాటు ఉందా?



ఫిట్‌నెస్ ప్రియులు ఉదయాన్నే ఖాళీ కడుపుతో నిమ్మ రసం గోరువెచ్చని నీటిలో కలిపి తాగడం తరచూ చూస్తుంటాం. దీనివల్ల కడుపులోని కొవ్వు తొలగిపోతుందని చాలా మంది భావిస్తుంటారు. ఈ పురాతన చిట్కా పలు ఆరోగ్య సమస్యలను కూడా నివారిస్తుందని నమ్ముతారు. ప్రతి ఉదయం గోరు వెచ్చని నీటిలో నిమ్మ రసం కలిపి తాగడం వల్ల శరీర రోగనిరోధక శక్తి పెరుగుతుంది. వ్యాధులను దూరంగా ఉంచుతుంది. నిమ్మకాయలోని అధిక విటమిన్ సి కంటెంట్ జలుబును నివారిస్తుంది. నిమ్మకాయలో పొటాషియం కూడా పుష్కలంగా ఉంటుంది. ఇది నరాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. రక్తపోటును నియంత్రిస్తుంది. శరీర ఆమ్ల స్థాయిని నిర్వహించడానికి కూడా సహాయపడుతుంది. తరచుగా అనారోగ్యానికి గురికాకుండా రక్షణ కల్పిస్తుంది. నిమ్మ నీరు దంత కుహరాలు, పంటి నొప్పి, చిగుళ్ల నొప్పి వంటి దంత సమస్యలను కూడా తక్షణమే పరిష్కరించగలదు. ఉదయాన్నే ఖాళీ కడుపుతో నిమ్మ నీరు తాగడం వల్ల మూత్రవిసర్జన సైతం మెరుగుపడుతుంది. ఇది శరీరం నుంచి విషాన్ని, వ్యర్థాలను తొలగిస్తుంది. అందువల్ల నిమ్మ రసం తాగడం వల్ల మెరిసే చర్మం పొందవచ్చు. ఇది జీర్ణ సమస్యలను పరిష్కరించడంలో కూడా చాలా ప్రభావవంతంగా ఉంటుంది. ఖాళీ కడుపుతో నిమ్మ నీరు తాగడం వల్ల జీర్ణ శక్తి పెరుగుతుంది. అజీర్ణంతో బాధపడేవారికి ఈ నిమ్మ నీరు అద్భుతంగా పనిచేస్తుంది. అయితే ఈ నిమ్మకాయ నీటిని తప్పుడు సమయంలో, తప్పుడు మార్గంలో తాగితే ఆరోగ్యానికి విషం మాదిరి ప్రతికూలంగా పని చేస్తుంది. యాసిడ్ రిఫ్లక్స్ వంటి సమస్యలు ఉన్నవారు ఖాళీ కడుపుతో నిమ్మ నీరు తాగడం అంత మంచిది కాదు. నిమ్మ నీరు తాగడం వల్ల దంతాల ఎనామిల్ దెబ్బతింటుందని నిపుణులు అంటున్నారు. ముఖ్యంగా నోటిలో పుండ్లు ఉంటే నిమ్మ నీటిని తాగడం వల్ల అవి మరింత తీవ్రతరం అవుతాయి. ఎల్లప్పుడూ గోరువెచ్చని నీటిలో నిమ్మరసం కలిపి తాగడం మంచిది. తాగిన వెంటనే పళ్ళు తోముకోకూడదు. రోజుకు ఒకటి కంటే ఎక్కువసార్లు నిమ్మ నీరు తాగకూడదు. ఈ నీటిని నేరుగా తాగడం కంటే స్ట్రా ద్వారా తాగడం వల్ల ఎనామిల్ సురక్షితంగా ఉంటుంది. అల్సర్లు లేదా తీవ్రమైన అసిడిటీ ఉంటే ఈ నీళ్లు అస్సలు తాగకూడదు. అవసరమైతే వైద్యుడిని సంప్రదించడం మరచిపోకూడదు.

# అరటిఆకు భోజనం ఎందుకు మంచిది



అరటి ఆకు భోజనం తెలుగు వారికి కొత్తేమీ కాదు. మన దేశంలో ముఖ్యంగా దక్షిణాదిలో అనేక ప్రాంతాలలో ఈ ఆచారం చాలా కాలంగా కొనసాగుతోంది. ముఖ్యంగా దక్షిణ, ఆగ్నేయాసియాలో అరటి ఆకులను ఆహారాన్ని భుజించడానికి విస్తృతంగా ఉపయోగిస్తారు. అరటి ఆకులు సాంప్రదాయకంగానే కాకుండా ఆరోగ్యానికి కూడా చాలా ప్రయోజనకరంగా భావిస్తారు. అరటి ఆకులు పెద్దగా, వెడల్పుగా ఉంటాయి. వేడి ఆహారాన్ని వాటిపై వడ్డించినప్పుడు అవి తేలికపాటి, సహజమైన వాసనను వెదజల్లుతాయి. ఇది ఆహారాన్ని మరింత సువాసనగా, రుచికరంగా చేస్తుంది. ఈ వాసన తినే వారికి ఆనందాన్ని పెంచడమే కాకుండా జీర్ణక్రియకు కూడా సహాయపడుతుంది. అరటి ఆకులలో పాలీఫెనాల్స్ అనే సహజ యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి గ్రీన్ టీ, కొన్ని పండ్లలో కూడా కనిపిస్తాయి. వేడి ఆహారాన్ని ఆకులపై ఉంచినప్పుడు ఈ పోషకాలు ఆహారంలో కరిగిపోతాయి. వీటిల్లోని యాంటీఆక్సిడెంట్లు శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి సహాయపడతాయి. ఇది క్యాన్సర్, గుండె జబ్బులు, మధుమేహం వంటి తీవ్రమైన వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అరటి ఆకులు యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కూడా కలిగి ఉంటాయి. ఆకుల ఉపరితలంపై ఉండే కొన్ని సహజ సమ్మేళనాలు హానికరమైన బ్యాక్టీరియా పెరుగుదలను నిరోధిస్తాయి. ఇది ఫుడ్ పాయిజనింగ్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఆహారాన్ని సురక్షితం చేస్తుంది. అరటి ఆకుల బయటి పొర జీర్ణక్రియకు సహాయపడే సహజ మైనపు పదార్థాన్ని కలిగి ఉంటుంది. వేడి ఆహారాన్ని ఆకులపై ఉంచినప్పుడు ఈ పొర కొద్దిగా కరిగి, జీర్ణక్రియకు సహాయపడే పదార్థాలను ఆహారంలోకి విడుదల చేస్తుంది. ఈ ప్రక్రియ జీర్ణవ్యవస్థను బలోపేతం చేస్తుంది. కడుపును శుభ్రంగా ఉంచడంలో సహాయపడుతుంది. ప్లాస్టిక్ లేదా సింథటిక్ ప్లేట్లతో పోలిస్తే అరటి ఆకులు పూర్తిగా సహజమైనవి, రసాయన రహితమైనవి. వాటిలో సాధారణంగా ప్లాస్టిక్‌లలో కనిపించే ః‌ఖం లేదా థాలేట్‌ల వంటి హానికరమైన రసాయనాలు ఉండవు. అందువల్ల ఆహారంలో విషపూరిత రసాయనాలు కలిపే ప్రమాదం లేదు. అరటి ఆకులలో ఉండే యాంటీఆక్సిడెంట్లు, పాలీఫెనాల్స్ రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి సహాయపడతాయి. అలాగే దాని యాంటీ బాక్టీరియల్ లక్షణాలు శరీరంలోకి హానికరమైన బ్యాక్టీరియా ప్రవేశించకుండా నిరోధిస్తాయి. తద్వారా ఇన్ఫెక్షన్ ప్రమాదాన్ని తగ్గిస్తాయి. శరీర రక్షణను పెంచుతాయి. అరటి ఆకులు ఆరోగ్యానికి మాత్రమే కాకుండా పర్యావరణానికి కూడా చాలా మేలు చేస్తాయి. అవి పూర్తిగా జీవఅధోకరణం చెందుతాయి. పర్యావరణానికి వ్యర్థాలను మిగిలించవు. అలాగే అరటి ఆకులపై వడ్డించిన వేడి ఆహారం సహజ వాసన తినే అనుభవాన్ని మరింత ఆహ్లాదకరంగా మారుస్తుంది. జీర్ణక్రియను కూడా మెరుగుపరుస్తుంది.

# రోజుకు ఎన్ని చపాతీలు తింటే ఆరోగ్యానికి మంచిది?

బరువు తగ్గాలనుకునే వారు మొదట చేసే పని అన్నం మానేసి చపాతీలు తినడం. చపాతీ ఆరోగ్యకరమే అనడంలో సందేహం లేదు.. కానీ ఆరోగ్యకరమైన పదార్థమైనా సరే.. ఏది ఎంత తినాలో అంతే తినాలి. చపాతీ తయారీ నుండి, అది తినే సమయం వరకు మనం చేసే చిన్న చిన్న తప్పులే మన ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. నేటి బిజీ జీవితంలో ఫిట్‌నెస్‌పై అవగాహన పెరుగుతోంది. ఈ క్రమంలో అన్నం మానేసి చపాతీలు తినేవారి సంఖ్య భారీగా పెరిగింది. చపాతీ ఆరోగ్యకరమే అయినప్పటికీ సరైన అవగాహన లేకుండా ఎన్ని పడితే అన్ని తినడం వల్ల ప్రయోజనం కంటే నష్టమే ఎక్కువని పోషకాహార నిపుణులు హెచ్చరిస్తున్నారు. గోధుమ పిండితో తయారు చేసే చపాతీలో కార్బోహైడ్రేట్లు, ఫైబర్, తక్కువ మొత్తంలో ప్రోటీన్, ముఖ్యమైన ఖనిజాలు ఉంటాయి. ఇది జీర్ణక్రియకు తోడ్పడటమే కాకుండా ఎక్కువసేపు ఆకలి వేయకుండా చూస్తుంది. చపాతీ పరిమాణం అనేది వ్యక్తి చేసే శారీరక శ్రమ, వయస్సు, బరువుపై ఆధారపడి ఉంటుంది: సాధారణ శారీరక శ్రమ చేసేవారు రోజుకు 4 నుండి 6 చపాతీలు తీసుకోవచ్చు. మీరు వెయిట్ లాస్ జర్నీలో ఉంటే రోజుకు 2 నుండి 4 చపాతీలకు పరిమితం అవ్వడం మంచిది. వీటికి బదులుగా సలాడ్లు, పప్పు ధాన్యాలు ఎక్కువగా తీసుకోవాలి. శారీరక శ్రమ ఎక్కువగా చేసేవారు రోజుకు 6 నుండి 8 చపాతీలు తిన్నా పర్వాలేదు. చాలామంది రాత్రిపూట కడుపు నిండా చపాతీలు తింటారు. కానీ రాత్రి సమయంలో జీర్ణక్రియ నెమ్మదిగా ఉంటుంది. అందుకే నిపుణులు రాత్రిపూట 1 నుండి 2 చపాతీలు మాత్రమే తినాలని సూచిస్తున్నారు. అంతకంటే ఎక్కువ తింటే అజీర్ణం, కడుపు ఉబ్బరం వంటి సమస్యలతో పాటు బరువు పెరిగే అవకాశం ఉంది.



# పండ్లు, జ్యూస్.. ఆరోగ్యానికి ఏది మంచిది?




ఆరోగ్యంగా ఉండాలని మనం ప్రతిరోజూ ఒక గ్లాసు పండ్ల రసం తాగుతుంటాం. పండ్ల నుంచి వచ్చేదే కాబట్టి ఇది మన శరీరానికి ఎంతో మేలు చేస్తుందని నమ్ముతాం. కానీ, నిజంగా జ్యూస్ తాగడం వల్ల పండు తిన్నంత ప్రయోజనం ఉంటుందా? ముఖ్యంగా డయాబెటిస్ ఉన్నవారికి పండ్ల రసం వరం కంటే శాపంగా మారే అవకాశం ఉందా? ఆరోగ్యంపై అవగాహన పెరుగుతున్న ఈ రోజుల్లో చాలామంది ఫ్రూట్ జ్యూస్ తాగడం చాలా ఆరోగ్యకరమని భావిస్తుంటారు. ముఖ్యంగా షుగర్ ఉన్నవారు కూడా పండ్ల రసాలను ఎంచుకుంటూ ఉంటారు. అయితే పండ్లను రసంగా తీసుకోవడం కంటే.. పండును నేరుగా తినడమే శరీరానికి వంద రెట్లు మేలు చేస్తుందని డైటీషియన్లు హెచ్చరిస్తున్నారు. రక్తంలో చక్కెర పెరుగుదల: పండ్లను జ్యూస్ చేసినప్పుడు అందులోని సహజ చక్కెరలు శరీరానికి చాలా వేగంగా చేరుతాయి. ముఖ్యంగా మార్కెట్లో దొరికే ప్యాక్డ్ జ్యూస్‌లు తాగినప్పుడు రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరుగుతాయి. ఇది డయాబెటిస్ రోగులకు అత్యంత ప్రమాదకరం.పీచు పదార్థం కోల్పోవడం: పండ్ల వల్ల కలిగే అతిపెద్ద ప్రయోజనం ఫైబర్. జ్యూస్ తీసే ప్రక్రియలో ఈ ఫైబర్ దాదాపు పూర్తిగా తొలగిపోతుంది. ఫైబర్ లేకపోవడం వల్ల చక్కెర నేరుగా రక్తంలో కలిసిపోయి అనారోగ్యానికి దారితీస్తుంది.అధిక కేలరీలు: ఒక గ్లాసు రసం తయారు చేయాలంటే కనీసం మూడు నాలుగు పండ్లు వాడాల్సి ఉంటుంది. దీనివల్ల శరీరానికి అవసరమైన దానికంటే ఎక్కువ కేలరీలు, చక్కెర అందుతాయి. ఫలితంగా బరువు పెరగడం, షుగర్ లెవల్స్ నియంత్రణ తప్పడం వంటి సమస్యలు ఎదురవుతాయి. పండును నేరుగా నమలి తినడం వల్ల శరీరానికి పుష్కలంగా ఫైబర్ అందుతుంది. ఈ ఫైబర్ రక్తంలోకి చక్కెరను నెమ్మదిగా విడుదల చేస్తుంది. దీనివల్ల షుగర్ లెవల్స్ స్థిరంగా ఉంటాయి. పండ్లలోని విటమిన్లు, ఖనిజాలు ఏమాత్రం వృథా కాకుండా శరీరానికి అందుతాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడానికి తోడ్పడతాయి. ఆకలిగా ఉన్నప్పుడు జ్యూస్ కంటే పండు తినడం వల్ల కడుపు నిండిన అనుభూతి కలుగుతుంది. ఇది జంక్ ఫుడ్ తినకుండా మిమ్మల్ని అడ్డుకుంటుంది. డైటీషియన్ ముస్కాన్ కుమారి ప్రకారం.. ఒకవేళ మీరు జ్యూస్ తాగాలనుకుంటే, ఇంట్లో తయారుచేసిన తాజా రసాలను మాత్రమే చాలా తక్కువ పరిమాణంలో తీసుకోవాలి. ప్యాక్ చేసిన జ్యూస్‌లను పూర్తిగా నివారించడం ఉత్తమం. డయాబెటిస్ ఉన్నవారు ఏవైనా పండ్లు తీసుకునే ముందు తమ వైద్యులను సంప్రదించడం మంచిది.

## కూల్ డ్రింక్స్ తాగితే జుట్టు రాలిపోతుందా



ముప్పై ఏళ్లు కూడా దాటకముందే జుట్టు పల్చబడిపోతోందా..? రకరకాల షాంపూలు, నూనెలు మార్చినా ఫలితం ఉండటం లేదా..? అయితే మీరు వాడే ప్రోడక్ట్స్ కంటే కూడా.. మీరు రోజూ తాగే కూల్ డ్రింక్స్‌లోనే అసలు సమస్య దాగి ఉండొచ్చు. నేటి ఉరుకుల పరుగుల జీవితంలో చిన్న వయస్సులోనే జుట్టు రాలడం అనేది పురుషులలో ఒక పెద్ద ఆందోళనగా మారింది. జుట్టు రాలడం అనేది కేవలం వయస్సు మీద పడటం వల్లో లేదా వంశపారంపర్యంగానో వస్తుందని చాలామంది భావిస్తుంటారు. కానీ మన రోజువారీ ఆహారపు అలవాట్లు, ముఖ్యంగా మనం ఇష్టంగా తాగే తీపి పానీయాలు జుట్టు రాలడాన్ని వేగవంతం చేస్తున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కూల్ డ్రింక్స్, ప్యాక్ చేసిన పండ్ల రసాలు, ఎనర్జీ డ్రింక్స్, ఫ్లేవర్డ్ షేక్స్ ఇప్పుడు యువత జీవనశైలిలో భాగమయ్యాయి. ఆర్‌ఎంఎల్ హాస్పిటల్ మెడికల్ విభాగం డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ సుభాష్ గిరి అభిప్రాయం ప్రకారం.. ఈ డ్రింక్స్‌లో ఉండే అత్యధిక చక్కెర శరీరంలోని హార్మోన్ల వ్యవస్థను దెబ్బతీస్తుంది. ఇది తల చర్మం ఆరోగ్యంపై ప్రభావం చూపి, జుట్టు మూలాలను బలహీనపరుస్తుంది. అధిక చక్కెర వల్ల శరీరం జుట్టుకు అవసరమైన విటమిన్లు, ఖనిజాలను సరిగ్గా గ్రహించదు. పోషకాలు అందక జుట్టు పల్చబడటం ప్రారంభమవుతుంది. చక్కెర పానీయాలు శరీరంలో మంటను పెంచి చుండ్రు, స్కాల్ప్ ఇన్ఫెక్షన్లకు దారితీస్తాయి. మీరు ఇప్పటికే జుట్టు రాలడం లేదా పల్చబడటం వంటి సమస్యలను ఎదుర్కొంటుంటే.. ఈ మార్పులు తప్పనిసరి..తీపికి దూరం: కూల్ డ్రింక్స్, సోడాలు, ప్యాక్ చేసిన జ్యూస్‌లను క్రమంగా తగ్గించి, పూర్తిగా మానేయడానికి ప్రయత్నించండి. ప్రత్యామ్నాయాలు ఎంచుకోండి: వీటికి బదులుగా స్వచ్ఛమైన నీరు, కొబ్బరి నీళ్లు లేదా పంచదార లేని తాజా పండ్ల రసాలను తీసుకోండి. పౌష్టికాహారం: మీ ఆహారంలో ప్రోటీన్, పండ్లు, ఆకుకూరలు, తృణధాన్యాలు ఉండేలా చూసుకోండి. జీవనశైలి మార్పులు: ఒత్తిడిని తగ్గించుకోవడానికి యోగా లేదా ధ్యానం చేయండి. ప్రతిరోజూ కనీసం 7-8 గంటల గాఢ నిద్ర జుట్టు ఆరోగ్యానికి చాలా ముఖ్యం. జుట్టు రాలడం ప్రారంభమైనప్పుడు కేవలం షాంపూలు, నూనెలు మార్చడం కంటే.. లోపలికి తీసుకునే ఆహారంపై దృష్టి సారించడం ముఖ్యం. తీపి పానీయాలకు స్వస్తి చెప్పి, ఆరోగ్యకరమైన అలవాట్లను అలవరచుకోవడం ద్వారా జుట్టును రక్షించుకోవచ్చు.

## ఫేస్‌బుక్ లైవ్‌తో.. లక్షల చీరలు అమ్మింది.!



చీరలు అమ్మాలంటే పెద్ద షోరూమ్ ఉండాలి. ఇంకా భారీ పెట్టుబడి పెట్టాలి. మనకు తెలిసి ఇవే అవసరమని అనుకుంటాం. కానీ.. హైదరాబాద్‌కు చెందిన సంగీత రాజేష్ ఇవేవీ అవసరం లేదని నిరూపించింది. ఫేస్‌బుక్ లైవ్ ద్వారా చీరలు అమ్ముతూ పెద్ద విజయం సాధించింది. చీరలంటే నూరో.. వెయ్యో కాదు. ఏకంగా 10 లక్షలకు పైగా చీరలమ్మింది. సంగీత మొదట్లో ప్రీ-ప్రైమరీ కరికులమ్ డిజైనర్‌గా పనిచేసింది. ఫ్యాషన్ రంగంపై మక్కువతో నిఫ్ట్‌లో చేరింది. మచిలీపట్నం.. శ్రీకాళహస్తి వంటి ప్రాంతాలకు వెళ్లి కళంకారి.. చేనేత కళల గురించి అధ్యయనం చేసింది. కోర్సు తర్వాత ఒక చిన్న బొటిక్‌ను ప్రారంభించించింది. కానీ ఊహించని నష్టాలు వచ్చాయి. అది ఆమెకు పెద్ద పాఠం అయింది. సంప్రదాయ దుకాణాలకు బదులు డిజిటల్ మార్గాన్ని ఎంచుకోవాలనే నిర్ణయం తీసుకొని 2015 నుంచి ఆన్‌లైన్ ఎగ్జిబిషన్లు చేస్తూ ఫేస్‌బుక్ లైవ్ స్టార్ట్ చేసింది. ఐఎస్‌బీలో చదివిన అనుభవంతో వ్యాపార నైపుణ్యాలను మెరుగుపరుచుకుంది.

సంగీత బిజినెస్ స్పెషాలిటీ ఫేస్‌బుక్ లైవ్ షోలు. సూరత్ సిల్క్ మిల్స్.. కాంచీపురం హ్యాండ్లూమ్ కేంద్రాలు.. కళంకారి వర్క్‌షాప్‌లకు వెళ్లి అక్కడి నుంచే 6-8 గంటల పాటు లైవ్ ప్రసారం చేస్తుంది. ప్రతి చీరను చూపిస్తూ దాని ఫాబ్రిక్.. డిజైన్ల గురించి ఒక కథలా చెప్తుంది. లైవ్ చూసేవారు నచ్చిన చీరను వెంటనే క్లెయిమ్ చేసుకోవచ్చు. మధ్యవర్తులు లేకుండా చేనేత కార్మికుల నుంచి నేరుగా వినియోగదారులకు చేరేలా చూస్తారు. ఒక్క షోలో తక్కువలో తక్కుత 5 వేల చీరలు అమ్ముడు పోతాయి. రూ.50 లక్షల వరకు ఆదాయం వస్తుంది. రూ.600 నుంచి రూ.45 వేల వరకు ధర ఉన్న చీరలను లైవ్ ద్వారా చూపిస్తుంది సంగీత. గత పదేళ్లలో సంగీత ఫేస్‌బుక్ లైవ్ ద్వారా 8.5 లక్షలకు మించిన ఫాలోవర్లను సంపాదించింది. వారి ద్వారా దాదాపు 10 లక్షలకు పైగా చీరలు అమ్మింది. ఢిల్లీ నుంచి బెంగళూరు వరకు రోడ్‌షోలు చేస్తూ ప్రాంతీయ చీరలను ప్రపంచానికి చేరుస్తోంది. లాజిస్టిక్స్.. కస్టమర్ సపోర్ట్.. సోషల్ మీడియా టీమ్‌లు ఏర్పాటుచేసి సంగీతాస్ సారీ ఎంపోరియం ద్వారా 100 మందికి పైగా ఉపాధి కల్పిస్తోంది. ఇటీవలబంజారా హిల్స్‌లో 5 వేల చదరపు అడుగుల షోరూమ్‌ను ఓపెన్ చేసింది సంగీత. ఈ షోరూంలో దాదాపు 15 వేలకు మించిన చీరలు అందుబాటులో ఉన్నాయి. సంగీత ఏదో తన వ్యాపారం చేసుకొని చేతులు దులుపుకోవడం లేదు. చేనేత కార్మికులు.. డిజైనింగ్ కళాకారులకు మంచి మార్కెట్‌ను చూపిస్తుంది. వారసత్వ చేనేత కళలను కొత్త తరానికి వినూత్న రీతిలో పరిచయం చేస్తుంది. వ్యాపారంలో వినూత్నతతో పాటు సామాజిక బాధ్యత అవసరమని తెలియజేస్తోంది. చేతిలో పెట్టుబడి కోసం పైసా లేకపోయినా ఒక స్మార్ట్‌ఫోన్‌తో సామ్రాజ్యం నిర్మించవచ్చు సంగీత తన సక్సెస్ ద్వారా నిరూపిస్తోంది. ఏడాదికి 3-5 మిలియన్ డాలర్ల వ్యాపారం చేస్తున్న ఈ మోడల్ లైవ్ కామర్స్‌కు మార్గదర్శకం. తన సక్సెస్ స్టోరీ సృజనాత్మకత.. పట్టుదలతో ఏదైనా సాధ్యమే అని చెప్తోంది.

## ఎప్పటికీ యవ్వనంగా కనిపించాలా!


ఎప్పుడైనా సరే మనకి బాడీలోపలి నుంచి పోషణ అందితే బాడీ, స్కిన్ కూడా బయటి నుంచి అందంగా మారుతుంది. దానికోసం సరైన కేర్ తీసుకోవడంతో పాటు డైట్ కూడా తీసుకోవాలి. అప్పుడే బాడీ, స్కిన్ లోపలి నుంచి అందంగా, ఆరోగ్యంగా కనిపిస్తుంది. ముఖ్యంగా, మన డైట్‌లో కొన్ని సూపర్ ఫుడ్స్‌ని చేర్చుకుంటే అవి మన స్కిన్‌ని అందంగా మెరిపించేలా చేస్తాయని చెబుతున్నారు డాక్టర్ శ్రీకరి. వాటిని తీసుకోవడం వల్ల ముడతలు తగ్గి మీరు 10 ఏళ్ళు చిన్నవారిలా కనిపిస్తారని సూచిస్తున్నారు. ఉసిరికాయలు మనకి సీజన్‌లో దొరుకుతాయి. కానీ, వీటిని మనం అన్‌సీజన్‌కి కూడా ఉపయోగపడేలా ప్రిజర్వ్ చేసి పెట్టుకోవచ్చు. వీటిని మనం తీసుకోవడం వల్ల కొల్లాజెన్ అందుతుంది. దీంతో స్కిన్ సాగిపోకుండా, ముడతలు పడకుండా ఉంటుంది. గ్లోయింగ్‌గా మెరుస్తుంది.

## మహిరా శర్మ: యూత్‌ఫుల్ ఆకర్షణ, పెరుగుతున్న స్టార్‌డమ్



# 100 కోట్లు.. బాలయ్య, నాగ్ నెక్స్ట్ ప్లాన్స్ తో సాధ్యమేనా?






టాలీవుడ్ సీనియర్ హీరోలు నందమూరి బాలకృష్ణ, కింగ్ నాగార్జున ఇప్పుడు తమ అప్ కమింగ్ మూవీస్ తో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. రీసెంట్ గా అఖండ 2: తాండవం మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన బాలయ్య.. ఇప్పుడు డైరెక్టర్ గోపీచంద్ మలినేని దర్శకత్వంలో వర్క్ చేస్తున్నారు. ఇప్పటికే వారి కాంబోలో వీరసింహారెడ్డి సినిమా రాగా.. ఇప్పుడు మరోసారి కలిసి సినిమా చేస్తున్నారు.పీరియాడిక్ బ్యాక్ డ్రాప్ తో రూపొందుతున్న ఆ సినిమాలో బాలయ్య డ్యూయల్ రోల్ పోషిస్తున్నారు. రెండు పాత్రలకు సంబంధించిన లుక్స్ ఇప్పటికే రిలీజ్ అయ్యి.. మంచి రెస్పాన్స్ అందుకున్నాయి. సినిమాపై ఆడియన్స్ తోపాటు అభిమానుల్లో సూపర్ బజ్ క్రియేట్ చేశాయి. 2026 దసరాకు ఆ సినిమాతో బాలయ్య ప్రేక్షకుల ముందుకు రానున్నారని టాక్ వినిపిస్తోంది.అదే సమయంలో నాగార్జున ప్రస్తుతం తన 100వ సినిమా చేస్తున్నారు. చివరగా శేఖర్ కమ్ముల దర్శకత్వం వహించిన కూలీ మూవీతో థియేటర్స్ లో సందడి చేసిన ఆయన.. ఇప్పుడు రా కార్తీక్ దర్శకత్వంలో కింగ్ 100 చేస్తున్నారు. యాక్షన్ ఫ్యామిలీ డ్రామాగా సినిమా ఉండనుందని తెలుస్తోంది. నాగ్ కెరీర్ లో ల్యాండ్ మార్క్ మూవీ కావడంతో అంతా భారీ అంచనాలు పెట్టుకున్నారు.అయితే ఇప్పుడు బాలయ్య, నాగ్ షూటింగ్స్ లో పాల్గొంటుండగా.. సోషల్ మీడియాలో కొత్త చర్చ మొదలైంది. వారిద్దరూ రూ.100 కోట్ల షేర్ మార్క్ ఎప్పుడు అందుకుంటారోనని అంతా మాట్లాడుకుంటున్నారు. ఇప్పటికే కెరీర్ లో కొన్ని వందల సినిమాలు చేసిన వారు.. రూ.100 కోట్ల షేర్ ను ఏ మూవీతో కూడా సాధించలేదు. కానీ టాలీవుడ్ కు చెందిన అనేక మంది హీరోలు ఆ ఘనత అందుకున్నారు.సీనియర్ హీరోల్లో చిరంజీవి, వెంకటేష్ తోపాటు ప్రభాస్, ఎన్టీఆర్, మహేష్ బాబు, రామ్ చరణ్, అల్లు అర్జున్, పవన్ కళ్యాణ్ సహా పలువురు రూ.100 కోట్ల షేర్ ను ఆయా చిత్రాలతో ఇప్పటికే సాధించారు. అందుకే ఇప్పుడు బాలకృష్ణ, నాగార్జున వంతు మాత్రమే మిగిలింది. దీంతో తమ అప్ కమింగ్ మూవీస్ తో వారిద్దరూ ఆ మార్క్ ను అందుకోవాలని అంతా కోరుకుంటున్నారు.నిజానికి బాలయ్య.. అఖండ, వీరసింహారెడ్డి, భగవంత్ కేసరి వంటి సినిమాలతో రూ.100 కోట్ల షేర్ దగ్గరకు వెళ్లి ఆగిపోయారు. నాగార్జున కూడా సేమ్ అంతే. ఆయన నటించిన సోగ్గాడే చిన్నినాయనా, బంగార్రాజు వంటి సినిమాలు రూ.70 కోట్ల షేర్ వరకు రాబట్టాయి. అందుకే ఇప్పుడు అప్ కమింగ్ మూవీలతో రూ.100 కోట్ల షేర్ మార్క్ ను నాగ్, బాలయ్య అందుకుంటారో లేదో అన్నది వేచి చూడాలి.

## నుపుర్ సనన్ ఆమె హల్దీ వేడుకలో పసుపు రంగులో మెరుస్తుంది



## డిప్రెషన్ లోకి వెళ్లిపోయా.. ఆ నరకం నుండి బయటపడ్డానికి ఇన్నాళ్లు పట్టింది!



భూమి పెడ్నేకర్ ఇటీవల 'ది రాయల్స్' సిరీస్‌లో ఇషాన్ ఖట్టర్‌తో కలిసి నటించిన తర్వాత ఒక్కసారిగా సినిమాలకు విరామం ప్రకటించింది. ఇది ఏదో ప్రచార చిత్రం కోసం చేసిన పని కాదని ఆమె స్పష్టం చేసింది. గత ఏడాది జూన్ నుంచే తాను ఈ విరామంలో ఉన్నట్లు తాజాగా వెల్లడించింది. వరుస సినిమాలతో బిజీగా ఉండకుండా, అసలు తనకంటూ కొంత సమయం కేటాయించుకోవాలనే ఉద్దేశంతోనే ఆమె ఈ నిర్ణయం తీసుకుంది. గ్లామర్ ప్రపంచంలో ఎప్పుడూ లైమ్ లైట్‌లో ఉండాలనుకునే వారికి భూమి తీసుకున్న ఈ నిర్ణయం ఒక పెద్ద సంచలనంగా మారింది. ఈ విరామానికి ప్రధాన కారణం సోషల్ మీడియాలో తనపై జరుగుతున్న విపరీతమైన ట్రోలింగ్ అని భూమి బహిరంగంగానే అంగీకరించింది. నిరంతరం విమర్శలు, నెగెటివిటీ మధ్య పని చేయడం వల్ల మానసిక సమతుల్యత దెబ్బతింటుందని భావించిన ఆమె, వ్యక్తిగత జీవితానికి ప్రాధాన్యతనిస్తూ సైలెంట్‌గా తప్పుకుంది. ఎటువంటి గొడవలు, డ్రామాలకు తావు లేకుండా ప్రైవేట్‌గా గడపడం వల్ల తనపై తనకు నమ్మకం పెరిగిందని, భావోద్వేగపరంగా మళ్ళీ స్థిరపడగలిగానని ఆమె పేర్కొంది. 'ది రాయల్స్'లో తన నటనకు వచ్చిన ప్రశంసలు ఈ కష్టకాలంలో తనకు ఎంతో ధైర్యాన్ని ఇచ్చాయని ఆమె సంతోషం వ్యక్తం చేసింది.ఈ విరామం విషయంలో భూమి ఎంత సీరియస్‌గా ఉందో చెప్పడానికి ఒక ఉదాహరణే ఆమె తీసుకున్న ఆర్థిక నిర్ణయాలు. సాధారణంగా ఏ నటి అయినా వచ్చిన అవకాశాలను వదులుకోవడానికి ఇష్టపడదు, కానీ భూమి మాత్రం తాను అప్పటికే తీసుకున్న సైనింగ్ అమౌంట్లను నిర్మాతలకు తిరిగి ఇచ్చేసింది. అంతేకాకుండా, కొత్త ప్రాజెక్టుల కోసం వచ్చిన చెక్కులను కూడా సున్నితంగా తిరస్కరించింది. ఇలా చేయటం ఆమె వ్యక్తిత్వవంకు నిదర్శనం. తాను మానసికంగా సిద్ధంగా లేనప్పుడు ఏ సినిమాకు కమిట్ అవ్వడం సరికాదని ఆమె భావించింది. ఈ పని ఆమె వృత్తి పట్ల ఉన్న నిబద్ధతను, నిజాయితీని చాటి చెబుతోంది. తనను తాను మళ్ళీ కొత్తగా ఆవిష్కరించుకోవడానికి ఈ విరామం ఒక రీసెట్ బటన్‌లా పనిచేస్తుందని ఆమె నమ్ముతోంది. ఇక భూమి త్వరలో ప్రైమ్ వీడియో వెబ్ సిరీస్ దల్దల్‌లో కనిపించనుంది. ఆమె ఇంతకూ మునుపు మరో ప్రాజెక్ట్‌ను కూడా పూర్తి చేసింది. ఇప్పుడు ఆమె తదుపరి చిత్రాలకు,వెబ్ సిరీస్ కు ప్రేక్షకులు ఎలా స్పందిస్తారో చూడాలి.గ్లామర్ రంగంలో ఉంటూ నెగెటివిటీని తట్టుకుని నిలబడటం కత్తిమీద సామే. కానీ భూమి పెడ్నేకర్ లాగా తన మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ సినిమాలకు, డబ్బుకు దూరంగా ఉండటం నిజంగా గొప్ప విషయం. ఇది ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం.